teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 399 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 12 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## మూడు రోజులు పాటు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు

### అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడి



హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో రానున్న మూడు రోజులు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం తెలంగాణలో నైరుతి రుతుపవనాల కదలికలు చురుకుగా

మిగతా 2 లో



## కేసీఆర్‌కు పవర్ కమిషన్ నోటీసులు

### విద్యుత్ కొనుగోళ్లలో మీ పాత్ర ఏమిటి

### జూన్ 30 లోపు సమాధానం ఇవ్వాలని పేర్కొన్న కమిషన్

హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): లోక్ సభ ఎన్నికల్లో చతికిలపడిన బీఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ అధినేత కేసీఆర్ కు నోటీసులు అందాయి. ఆయన సీఎంగా ఉన్న పదేళ్ల సమయంలో విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలకు సంబంధించి నోటీసులు అందాయి. విద్యుత్ కొనుగోళ్లలో మీ పాత్ర ఏమిటి అంటూ పవర్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. 2024, జూన్ 30వ తేదీ లోపు సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పవర్ కమిషన్ పేర్కొంది. పవర్ కమిషన్ నోటీసులపై కేసీఆర్ బృందం స్పందించిట్లు

మిగతా 2 లో

## కులగణనకు ప్రభుత్వం కసరత్తు



### అన్ని సామాజిక వర్గాల కుల సర్వేకు ప్రభుత్వం నిర్ణయం



### రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులతో పీపుల్స్ కమిటీ భేటీ

### సామాజిక, ఆర్థిక కుల సర్వే అంశాలపై చర్చ

### వారంలోపే తేదీలను ప్రకటిస్తామని వెల్లడి

**కులగణనకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన కుల సర్వే చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో నిర్దిష్టంగా కుల సర్వే చేపట్టాలని, పూర్తిస్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని బీసీ కమిషన్‌ను కోరింది. దీంతో కులసర్వేకు విధివిధానాల ఖరారు, ప్రశ్నావళి రూపకల్పన, అవలంభించాల్సిన పద్ధతులపై బీసీ కమిషన్ చర్యలు మొదలుపెట్టింది.**

తెలంగాణ బ్యూరో, జూన్ 11 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులతో పీపుల్స్ కమిటీ భేటీ అయింది. రాష్ట్రంలో త్వరలో చేపట్టబోచే సామాజిక, ఆర్థిక కుల సర్వేకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. మౌలిక అభిప్రాయాలను, లిఖిత పూర్వక ప్రతిపాదనలు పరిశీలించి చర్యలు చేపట్టేలా ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని పీపుల్స్ కమిటీ కోరింది. పలు సలహాలు సూచనలతో పాటు లిఖిత పూర్వకంగా పలు అధ్యాయన పత్రాలను

మిగతా 2 లో



## పాఠశాల ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫాం

### విజయవంతమైన ప్రభుత్వ ప్రణాళిక

### ప్రణాళికబద్ధమైన చర్యలకు మంత్రి సీతక్క చొరవ



**తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభం మొదటి రోజే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేయాలన్న ప్రభుత్వ లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు సకాలంలో స్టిచింగ్ పనులు పూర్తయ్యేలా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ప్రణాళిక బద్ధంగా వ్యవహరించారు.**

తెలంగాణ బ్యూరో, జూన్ 11 (తీన్మార్ న్యూస్): మహిళా సంఘాలకు స్టిచింగ్ పనులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పగించిన నాటి నుంచి, ఎప్పటికప్పుడు అధికారులను, మహిళా సంఘాలను సమన్వయపరుస్తూ గడువు లోగా పాఠశాలకు యూనిఫాంలో చేరేలా చర్యలు తీసుకున్నారు. దీంతో మొదటి రోజే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చినందుకు ఒక లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు స్టిచ్చింగ్ పనులను అప్పగించారు.కాగా యూనిఫాం స్టిచింగ్ పనులను దేశంలో తొలిసారిగా మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం అప్పగించినందుకు

మిగతా 2 లో



## వ్యతిరేకత నేపథ్యంలో కొత్త మద్యంకు తాత్కాలిక బ్రేక్

### నాణ్యత, ప్రామాణికతపై అనుమానాలతో వెనక్కి తగ్గినట్టు సమాచారం

.. వివరాలు 2లో



## కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా చార్జ్ తీసుకునేందుకు తేదీ ఫిక్స్

### ఈ నెల 13న బొగ్గు, గనుల మంత్రిత్వశాఖ బాధ్యతల స్వీకరణ

.. వివరాలు 2లో

## ఆందోళనల బాటపట్టిన గురుకుల టీచర్ అభ్యర్థులు

గురుకుల బోర్డు కారణంగా నష్టపోయాం

తమకు అపాయింట్మెంట్లు ఇచ్చి ఆదుకోవాలని అభ్యర్థనలు

మరోవైపు గురుకుల టీచర్ల డిమాండ్

బదిలీలు పదోన్నతులు తర్వాతే కొత్తవారికి పోస్టింగ్ ఇవ్వాలి

2



## విచారణకు హాజరయ్యే వారు అఫిడవిట్లు ఫైల్ చేయాలి

### తప్పుడు అఫిడవిట్లు ఇస్తే చర్యలు తీసుకుంటాం

### కాళేశ్వరం కమిషన్ చీఫ్ పీసీ ఘోష్



హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): ఈ నెల 25వ తేదీలోపు తమ విచారణకు హాజరైన వారందరూ అఫిడవిట్లు ఫైల్ చేయాలని, తప్పుడు

మిగతా 2 లో

## నీట్ కౌన్సిలింగ్ స్టేకు సుప్రీం నిరాకరణ

### కౌన్సెలింగ్ ప్రారంభించండి.. కౌన్సెలింగ్‌ను ఆపడం లేదు:సుప్రీం

### కేంద్రానికి, ఎన్‌టీఏకి నోటీసులు జారీ

### సమాధానం వచ్చిన తర్వాత కేసు తదుపరి విచారణ

న్యూ ఢిల్లీ, జూన్ 11 (తీన్మార్ న్యూస్): నీట్ ప్రశ్నపత్రం లీక్ అయిందని కొందరు విద్యార్థులు సుప్రీం కోర్టు వెళ్లారు. అలాగే నీట్-యూజీ 2024 పరీక్షలను రద్దు చేయాలన్నారు. దీనిపై సుప్రీంకోర్టు మంగళవారం కేంద్రానికి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)కి నోటీసులు జారీ చేసింది. న్యాయమూర్తులు

మిగతా 2 లో





## ఉన్నత విద్యా సంస్థల్లో ఏడాదికి రెండు సార్లు అడ్మిషన్స్

### అనుమతించిన యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్

### మే 5న జరిగిన యూజీసీ సమావేశంలో ఈ నిర్ణయం

### 2024-25 విద్యా సంవత్సరం నుంచే అమలు




న్యూ ఢిల్లీ, జూన్ 11 (తీన్మార్ న్యూస్): ఉన్నత విద్యా సంస్థల్లో ఏడాదికి రెండు సార్లు ప్రవేశాలు నిర్వహించేందుకు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్(యూజీసీ) అనుమతించింది. ఈ విషయాన్ని కమిషన్ చైర్‌పర్సన్ ఎమ్ జగదీష్ కుమార్ మంగళవారం వెల్లడించారు. 2024-25 విద్యా సంవత్సరం నుంచి సంవత్సరానికి

మిగతా 2 లో



## కొత్త కుట్రకు తెరలేపిన కేటీఆర్

### అంటూ ఆరోపణలు

### టీఎస్‌ను టీజీగా మార్చడంపై అసత్యపు ప్రచారం

### అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

.. వివరాలు 2లో



## ప్రజాభవన్‌లో ప్రజావాణికి వినతులను స్వీకరించిన సీతక్క

**ప్రజాసమస్యలపై దరఖాస్తులు స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతోంది. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క హాజరై ప్రజల నుండి వినతులను స్వీకరించి, వినతులను పరిశీలిస్తున్నారు.**

హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్):ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలపై ప్రజలు ప్రజావాణినిలో అధికంగా దరఖాస్తులను

మిగతా 2 లో

# విడుదలైన టీజీ ఎడ్‌సెట్ ఫలితాలు

## ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షలో 96.90 శాతం ఉత్తీర్ణత

హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): రెండేళ్ల బీఈడీ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్ 2024ఫలితాలు విడుదలయ్యాయి. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, మహాత్మా గాంధీ వర్సిటీ ఇంచార్జి వీసీ నవీన్ మిట్టల్ కలిసి ఫలితాలను విడుదల చేశారు. ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షలో 96.90 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంకులోని టీజీ కాలేజ్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ హాల్‌లో ఎడ్ సెట్ ఫలితాలు విడుదల చేశారు. ఆన్ లైన్ కంప్యూటర్ బేస్ట్ విధానంలో మే 23న పరీక్షను నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎడ్‌సెట్‌కు 33,879 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. సెషన్ -1లో 16,929 మందికి గానూ 14,633 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. సెషన్ -2 లో 16,950 మందికి గానూ 14,830 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు.

# కేసీఆర్‌కు పవర్ కమిషన్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

తెలిసింది. జూలై 30వ తేదీలోపు సమాధానం ఇవ్వటానికి సమయం కావాలని కేసీఆర్ కోరినట్లు కమిషన్ తెలిపింది. అయితే జూన్ 30వ తేదీలోపు సమాధానం చెప్పాలని కమిషన్ స్పష్టం చేసినట్లు సమాచారం. కేసీఆర్ ఇచ్చే సమాధానం సంతృప్తిగా లేకపోతే ప్రత్యక్ష విచారణకు పిలుస్తామని కమిషన్ స్పష్టం చేసింది. జూన్ 30వ తేదీలోపు లిఖితపూర్వక సమాధానం ఇవ్వాల్సిందేనని పవర్ కమిషన్ స్పష్టం చేసింది. భద్రాద్రి, యాదాద్రి, ఛత్తీస్ ఘడ్ విద్యుత్ ఒప్పందాలపై అప్పటి సీఎంగా కేసీఆర్ పాత్రపై ఉన్న అనుమానాలు, లోగుట్టుపై ఉన్న సందేహాలకు కేసీఆర్ సమాధానం చెప్పాల్సి ఉంటుందని కమిషన్ పేర్కొంది. బీఆర్ఎస్ అధినేతకు నోటీసులు రావడంతో కింది స్థాయి శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ఇప్పటికే కవిత జైలులో ఉన్నారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ విచారణ సాగుతోంది. తాజాగా కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడంతో ఏం జరుగుతుందోనని ఆందోళనగా ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి కూడా బీఆర్ఎస్ పెద్ద సమస్య ఏర్పడే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ వీడేందుకు పలువురు ఎమ్మెల్యేలు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొంత మంది కాంగ్రెస్ తో టచ్ లోకి వెళ్లగా.. కొంత మంది బీజేపీతో చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒక్కరిద్దరు ఎమ్మెల్యేలు టీడీపీలో చేరేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# వ్యతిరేకత నేపథ్యంలో కొత్త మద్యంకు తాత్కాలిక బ్రేక్

హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఇటీవల కొత్తగా ఐదు మద్యం కంపెనీలకు ఇచ్చిన అనుమతులను తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలిసింది. మద్యం ప్రియుల నుంచి వస్తున్న వ్యతిరేకత, కొత్త కంపెనీల నుంచి వచ్చే ఉత్పత్తుల నాణ్యత, ప్రామాణికతపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెనుకకు తగ్గినట్టు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అనధికారికంగా కొత్త మద్యం విధానాన్ని ప్రవేశపెట్టేందుకు చేసిన ప్రయత్నాలపై ఇటీవల కొత్త బీర్ బ్రాండ్‌లపై నెటిజన్లు సైతం సోషల్ మీడియాలో వ్యతిరేకత వ్యక్తం చేశారు. కొత్తకొత్త మీమ్స్‌తో తమ నిరసనను వ్యక్తంచేశారు. దీంతో కొత్త మద్యం బ్రాండ్లపై రాష్ట్రవ్యాప్తంగా చర్చకు తెరలేచింది. మొత్తంగా కొత్త మద్యం బ్రాండ్ల వ్యవహారం తలనొప్పిగా మారడంతో కొత్త కంపెనీలకు ఇవ్వాల్సిన అనుమతులను తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలిసింది. తెలంగాణలో కొత్తగా బీర్లు సప్లయ్ చేసేందుకు ఐదు కొత్త కంపెనీలకు రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ అనుమతులు ఇచ్చింది. ఈ ఐదు కంపెనీలు సుమారు 27 రకాల బీర్లను తెలంగాణలో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం చేశాయి. అనుమతులు పొందిన కొన్ని కంపెనీల నేపథ్యం సరిగా లేకపోవడం, కొన్నిచోట్ల కల్తీ మద్యాన్ని విక్రయించారని వార్తలు రావడంతో ప్రజలు, మద్యం ప్రియుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ వ్యవహారంపై దృష్టిపెట్టడంతో ప్రభుత్వం ఆలోచనలో పడ్డట్టు తెలిసింది. దీంతో ఆయా కంపెనీల ప్రతినిధులతో చర్చించి వారికి ఇచ్చిన అనుమతులను ప్రస్తుతానికి నిలిపివేసినట్టు సమాచారం.

# కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా చార్జ్ తీసుకునేందుకు తేదీ ఫిక్స్

హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ బీజేపీ చీఫ్, సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి మోడీ 3.0 కేబినెట్‌లో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. మోడీ 2.0 మంత్రి మండలిలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగా పని చేసిన కిషన్ రెడ్డికి మోడీ 3.0 కేబినెట్‌లో కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా ఛాన్స్ దక్కింది. కేంద్ర మంత్రిగా ప్రధాని మోడీతో పాటే ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన కిషన్ రెడ్డి మంత్రిగా ఇంకా బాధ్యతలు స్వీకరించలేదు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి బొగ్గు, గనుల మంత్రిగా చార్జ్ తీసుకునేందుకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ నెల 13న ఉదయం 11 గంటలకు కిషన్ రెడ్డి బొగ్గు, గనుల మంత్రిత్వశాఖ బాధ్యతలు తీసుకోనున్నారు. కాగా, మోడీ 3.0 కేబినెట్‌లో తెలంగాణ నుండి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కేంద్ర మంత్రులుగా అవకాశం దక్కింది. కిషన్ రెడ్డికి కేబినెట్ హోదాతో మంత్రి దక్కగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కు హోం శాఖ సహాయ మంత్రి పోస్ట్ లభించింది.

# ఆందోళనల బాట పట్టిన గురుకుల టీచర్ అభ్యర్థులు




హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో తమ సమస్యల పరిష్కారం కోసం గురుకుల టీచర్ అభ్యర్థులు, నర్సింగ్ స్టాఫ్ సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు ఆందోళనల బాట పట్టారు. గత కొంతకాలంగా గురుకుల ఉద్యోగాలలో అవకతవకలు జరిగాయని, తాము గురుకుల బోర్డు కారణంగా నష్టపోయామని తమకు అపాయింట్మెంట్లు ఇవ్వాలని ఆందోళన బాట పట్టారు. మరోవైపు గురుకుల టీచర్లు కూడా గురుకుల విద్యా సంస్థల్లో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు పదోన్నతులు చేపట్టిన తర్వాతే కొత్తవారికి పోస్టింగ్ ఇవ్వాలని వారు డిమాండ్ చేసిన విషయం కూడా తెలిసిందే. ఈ క్రమంలో నేడు జూబ్లీహిల్స్ లోని రేవంత్ రెడ్డి నివాసం వద్ద గురుకుల టీచర్ అభ్యర్థులు తమ అపాయింట్మెంట్ లెటర్స్ ఇవ్వాలంటూ ధర్నా చేపట్టారు. జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు బైఠాయించిన గురుకుల టీచర్ అభ్యర్థులు నిరసన తెలిపారు. మోకాళ్లపై కూర్చుని తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆందోళన చేపట్టారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను గురుకుల టీచర్ అభ్యర్థులు అడ్డుకున్నారు. గురుకుల బోర్డు చేసిన తప్పులను తమపై రుద్దొద్దు అని, న్యాయం కావాలని వారు ఆందోళన చేశారు. నియామక ప్రక్రియ జరగకపోవడంతో ఒక్కొక్కరికి మూడు ఉద్యోగాలు వచ్చాయని చాలా మంది అభ్యర్థులు నష్టపోయారని పేర్కొన్నారు. ఇప్పటికైనా నియామకాల విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి తమకు న్యాయం చేయాలంటూ చేతులెత్తి దణ్ణం పెడుతూ వేడుకున్నారు. తాము కోర్టుకు వెళ్లి కోర్టు నుంచి కూడా తీర్పు తెచ్చుకున్నామని, అయినా తమకు పోస్టింగ్ ఇవ్వడం లేదని గురుకుల టీచర్ అభ్యర్థులు వాపోయారు. ఇంతకాలం ఎన్నికల కోడ్ ఉందని సాకుగా చెప్పారని, ఇప్పుడు స్కూళ్ళు ప్రారంభమవుతున్నా తమకు ఇంకెప్పుడు న్యాయం చేస్తారంటూ రేవంత్ రెడ్డి ఇంటి ముందు ఆందోళన చేశారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని గురుకుల టీచర్ అభ్యర్థులకు నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించారు. అలాగే జీతాలు రావట్లేదని సీఎం రేవంత్ రెడ్డి ఇంటి వద్ద నర్సింగ్ స్టాఫ్ నిరసన తెలిపారు. దీంతో పోలీసులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసి వారిని సైతం అక్కడి నుండి పంపిస్తున్నారు.

# కులగణనకు ప్రభుత్వం కసరత్తు



మొదటి పేజీ తరువాయి

అందజేశారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో కులసర్వే చేపట్టారన్నారు. సర్వేల్లో ఉత్పన్నమైన న్యాయపరమైన సమస్యలు, ప్రజాస్పందన, సాంకేతికంగా పలు అంశాలు, సాఫ్ట్ వేర్ రూపకల్పన అంశాలను వివరించారు. కులసర్వే ఆక్షన్ ప్లాన్ తయారీలో భాగంగా త్వరలో రాష్ట్రంలో అన్ని వర్గాల, ప్రతినిధులు, మేధావులు, ప్రజాసంఘాలను, కులసంఘాలను ఆహ్వానిస్తామన్నారు. వారంలోపే తేదీలను ప్రకటిస్తామని వెల్లడించారు. అందరి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకొని నిర్మాణాత్మకంగా, హేతుబద్ధంగా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. బీసీ కమిషన్ దేశవ్యాప్తంగా సేకరించిన అధ్యాయన వివరాలను పత్రాల రూపంలో పీపుల్స్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ భేటీలో బీసీ కమిషన్ సభ్యులు కె.కిశోర్ గౌడ్, సీహెచ్ ఉపేంద్ర, శుభప్రద్ పటేల్, సభ్య కార్యదర్శి బి.బాలమాయదేవి, పీపుల్స్ కమిటీ సభ్యులు జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్లు మురళి మనోహర్, పీఎల్ విశ్వేశ్వర్ రావు, ఐ.తిరుమలి, సంహాద్రి, పద్మబాషా, నరేంద్రబాబు, డాక్టర్ పృధ్వీరాజ్, దేవల్ల సమ్మయ్య, సతీష్ కొట్టే పాల్గొన్నారు.



# పాఠశాల ప్రారంభం రోజే “విద్యార్థులకు” యూనిఫాంల పంపిణి

మొదటి పేజీ తరువాయి



మంగళవారం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి మహిళ సంఘాల తరుపున మంత్రి సీతక్క ధన్యవాదములు తెలియజేశారు.

సకాలంలో పనులు పూర్తి చేసేలా వ్యవహరించిన మహిళా సంఘాలు, ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమిషనర్, పిర్ అండ్ ఆర్‌డి, సీఈఓ సర్ప్, కల్లెక్టర్లు, సర్ప్ అధికారులకు, డిఆర్డిఒ, అడిషనల్ డిఆర్డిఒ, డిపిఓలు ఏపిమ్ సిసి మరియు ఇతర అధికారులను మంత్రి సీతక్క అభినందించారు. పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీకి సిద్ధం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు మొదటి రోజే అందజేస్తారు.

గతంలో స్టిచ్చింగ్ పనులను పరిమిత సంఖ్యలో టైలర్లకు అప్పగించడం వల్ల, యూనిఫాంలు ఆలస్యమయ్యేవి. పాఠశాల ప్రారంభమైన మూడు నాలుగు నెలల వరకు విద్యార్థులకు యూనిఫాంలు అందేవికావు. ఈ సమస్యను గుర్తించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. దేశంలో తొలిసారిగా మహిళా సంఘాలకు స్టిచింగ్ పనులను అప్పగించింది. దీంతో పాటు 50 రూపాయలున్న కుట్టు కూలీని 75 రూపాయలకు పెంచింది తెలంగాణ ప్రభుత్వం. దీంతో మహిళా సంఘాలు యూనిఫామ్ స్టిచ్చింగ్ పనులను సవాలుగా తీసుకోని, సకాలంలో పూర్తి చేయగలిగాయి.రాష్ట్రంలో 64 లక్షల మంది మహిళా సంఘ సభ్యులు ఉండగా 18000 విలేజ్ ఆర్గనైషన్లు ఉన్నాయి. వారికి 15,30,603 (ఒక జత) యూనిఫామ్ లు కుట్టాలని ప్రభుత్వం ఆదేశించగా, ఇప్పటివరకు 90% యూనిఫాంలు పూర్తయ్యాయి. మహిళా సంఘాలు సహాయకులుగా ఈ పనిని చేసినందుకు ప్రభుత్వం తరుపున అభినందనలు తెలుపుతున్నామన్నారు సీతక్క. దానికి సుమారు Rs.50 కోట్ల స్టిచ్చిగ్ ఆదాయం, ప్రతి సంవత్సరం సమకూరుతుంది. భవిష్యత్ లో కూడా మహిళ సంక్షేమా కార్యక్రమాలు ద్వారా, ఇంక ఆదాయం పరమైన పనులు అప్పగించడం జరుగుతుంది. దానితో పాటు రెండవ జత, వారికి అందజేయదానికి సందిద్దంగా ఉన్నారు. ముందు రోజులలో ఇతర ప్రభుత్వ స్టిచింగ్ పని కూడా SHGs లకు మా ద్వారా జరుగుతుందని తెలిపారు.

# నీట్ కౌన్సిలింగ్ స్టేకు సుప్రీం నిరాకరణ

మొదటి పేజీ తరువాయి

విక్రమ్ నాథ్, అహ్సానుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. పరీక్షలో ఉత్తీర్ణులైన వారి ప్రవేశానికి సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. సమాధానం వచ్చిన తర్వాత కేసు తదుపరి విచారణను జూలై 8న చేపడతామని కోర్టు స్పష్టం చేసింది. మరోవైపు ఈ వ్యవహారంలో పారదర్శకత పాటించలేదని, దీనికి సంబంధించి సమాధానాలు కావాలని పిటిషనర్ వాదించారు. కౌన్సెలింగ్ ప్రారంభించండి. మేము కౌన్సెలింగ్‌ను ఆపడం లేదు అని సీనియర్ న్యాయవాది మాథ్యూస్ జె నెడుంపర కౌన్సెలింగ్‌ను నిలిపివేయాలని కోర్టును కోరగా జస్టిస్ నాథ్ అన్నారు. ఇది అంత సులభం కాదు, ఎందుకంటే మీరు దీన్ని (పరీక్ష నిర్వహించడం) పవిత్రమైనది. దానికి సమాధానాలు కావాలి పవిత్రత దెబ్బతింది. కాబట్టి మాకు సమాధానాలు కావాలి అని జస్టిస్ అమానుల్లా ఎన్టిఏ న్యాయవాదితో చెప్పారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జూన్ 4న నీట్ యూజీ 2024 పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. అందులో 67 మంది విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. ఇందుకు సంబంధించి ఫలితాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఇది కాకుండా మొదటి ఏడుగురు విద్యార్థులు హర్యానాలోని ఒకే కేంద్రం నుంచి వచ్చినట్లు విద్యార్థులు చెబుతున్నారు. నీట్ యూజీ 2024లో అవకతవకలు జరిగాయని, ప్రశ్నపత్రం లీక్ కావడంపై అనేక కేసులు నమోదయ్యాయని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. నీట్ ప్రవేశపరీక్ష పేపర్ లీక్ అయినట్లు ఆరోపణలు వస్తున్నందున పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించేలా ఎన్ టీఏను ఆదేశించాలంటూ జూన్ 1న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. శివాంగి మిశ్రా అనే వ్యక్తితోపాటు మరికొందరు ఈ పిటిషన్ వేశారు. మరోవైపు జూన్ 4న నీట్ ఫలితాలు వెలువడ్డాక కొందరు విద్యార్థులు సైతం సుప్రీంకోర్టుకెక్కారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కొందరు విద్యార్థులకు మాత్రమే గ్రేస్ మార్కులు కలపడాన్ని తప్పుబడుతూ కేసు వేశారు. మే 17న సైతం నీట్ ప్రవేశపరీక్షను రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలైంది. ఆ పిటిషన్ పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం ఎన్ టీఏకు నోటీసులు జారీ చేసింది.

అయితే అప్పుడు ఫలితాల ప్రకటనపై స్టే విధించేందుకు నిరాకరించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన పరీక్ష ఫలితాలపై స్టే విధించడం కుదరదని తేల్చి చెప్పింది. కేసు తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది.

# కొత్త కుట్రకు తెరలేపిన కేటీఆర్ అంటూ ఆరోపణలు

హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో కొత్త కుట్రకు తెరలేపాడని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆరోపించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. టీఎస్‌ను టీజీగా మార్చడంపై పింక్ మీడియాలో అసత్యపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కొత్త యూట్యూబ్ ఛానల్స్ పెట్టి వాటికి నెలకు మూడు లక్షలు ఇస్తున్నారని ఆరోపించారు. టీజీగా మార్చినందుకు వేలకోట్లు ఖర్చు అవుతున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. దీని వెనక కేటీఆర్ కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఇంట్లో కూర్చొని ఆయన ఇదంతా చేస్తున్నారని అన్నారు. గతంలోనే క్రిశాంక్ ఫేక్ జీవోలు తయారు చేసి జైల్లోకి పోయిండని తెలిపారు. తప్పుడు జీవో కాపీలు తయారు చేసి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్యాకేజీలు ఇచ్చి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. టీజీగా మార్చినేందుకు రూ.4630 కోట్లు ఖర్చు అవుతుందని ప్రచారం చేస్తున్నారని, దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. డీజీపీ వద్ద తేల్చుకుందాం రావాలని సూచించారు. సీఎం రేవంత్ వచ్చాక పదేండ్లు గడీల పాలనకు స్వస్తి పలికి ప్రజా పాలన తెచ్చామన్నారు. ఏసీలకు అలవాటు పడ్డ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలు వాస్తవాలను ప్రజలకు చెప్పాలని సూచించారు. ఏదైనా బాధ్యత గల జర్నలిస్టులు తప్పులు ఉంటే హెచ్చరించాలన్నారు.

# ఏఈఈ పోస్టుల నియామక పత్రాలు అందజేయాలి

## రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఎప్పుడో పూర్తయినా తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థులకు ఇంతవరకూ అపాయింట్మెంట్ లెటర్స్ ఇవ్వకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. గాంధీ భవన్ వద్ద మోకాళ్లపై నిరసన తెలుపుతున్న ఏఈఈ అభ్యర్థులకు ఎక్స్ (ట్విటర్) వేదికగా ఆయన సంఘీభావం తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏఈఈ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి వివిధ దశల్లో భర్తీ ప్రక్రియ పూర్తి చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్చి నెలలోనే అభ్యర్థుల డాక్యుమెంట్ వెరిఫికేషన్ పూర్తి చేసినా ఇప్పటికీ నియామక పత్రాలు ఇవ్వకపోవడంపై ఆయన మండిపడ్డారు. రాష్ట్ర మంత్రులు, అధికారులకు అభ్యర్థులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి ఏఈఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

# ఉన్నత విద్యా సంస్థల్లో ఏడాదికి రెండు సార్లు అడ్మిషన్స్

మొదటి పేజీ తరువాయి

రెండుసార్లు అంటే జులై-ఆగస్టు, జనవరి-ఫిబ్రవరిలలో ప్రవేశాలు కల్పించేందుకు అనుమతించనున్నట్లు తెలిపారు. మే 5న జరిగిన యూజీసీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా ప్రస్తుతం విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ప్రతి సంవత్సరం జూలై-ఆగస్టులో విద్యార్థులను చేర్చుకుంటున్నాయి. దీనివల్ల భారతదేశంలోని అన్ని ఉన్నత విద్యా సంస్థలు జూలై-ఆగస్టులో ప్రారంభమై మే-జూన్‌లో అకడమిక్ సెషన్‌ను ముగిస్తున్నాయి. గత ఏడాది ఒక అకాడమిక్ సంవత్సరంలో దూరవిద్యలో (ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్) విద్యార్థులు జనవరి, జూలైలో రెండుసార్లు ప్రవేశం పొందేందుకు యూజీసీ అనుమతించింది. ఈ నిర్ణయం వల్ల దాదాపు అయిదు లక్షల మంది విద్యార్థులు మరో విద్యా సంవత్సరం వరకు వేచి ఉండకుండా అదే ఏడాది డిగ్రీలో చేరడానికి సహాయపడిందని కుమార్ పేర్కొన్నారు. రెండుసార్లు ప్రవేశాలు కల్పించడం వల్ల ఉన్నత విద్యా సంస్థలు తమ ఫ్యాకల్టీ, ల్యాబ్, క్లాస్‌రూమ్, ఇతర సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు ఇప్పటికే ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని వెల్లడించారు. భారతీయ విద్యా సంస్థలు ఈ విధానం పాటించడం వల్ల అంతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేసేందుకు దోహదపడుతుందన్నారు. తద్వారా పోటీ ప్రపంచంలో మనం మరింత మెరుగుకావచ్చని, అంతర్జాతీయ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా వ్యవహరించినట్టు ఉంటుందన్నారు. దేశంలోని అన్ని యూనివర్సిటీలు ఈ విధానాన్ని పాటించడం తప్పనిసరి కాదన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, బోధనా సిబ్బంది కలిగిన ఉన్నత విద్యా సంస్థలు మాత్రం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. రెండుసార్లు ప్రవేశాలు కల్పించేందుకు వీలుగా విద్యాసంస్థల అంతర్గత నిబంధనలను మార్చుకోవాలని సూచించారు.

# ప్రజాభవన్‌లో ప్రజావాణికి వినతులను స్వీకరించిన సీతక్క

మొదటి పేజీ తరువాయి

చేసుకుంటున్నారని అన్నారు. సుపరిపాలన మరియు జవాబుదారీతనంతో కూడిన ప్రజల ప్రభుత్వం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. క్రమం తప్పకుండా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రజావాణికి దరఖాస్తు ఇచ్చే వారు కిలోమీటరు దూరం వరకు బారులు తీరిన అర్జీదారులు, తమ సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు అందజేశారు. ముఖ్యంగా భూవివాదాలు, పింఛన్లకు సంబంధించిన సమస్యలపై అధికారులకు వినతులు ఇచ్చేందుకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తున్నారని అన్నారు.

# మూడు రోజులు పాటు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

ఉన్నాయి. నాలుగు రోజులుగా అక్కడక్కడా తేలికపాటి వానలు, జల్లులు పడుతుండగా... మంగళ, బుధ, గురువారాల్లో చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్నిచోట్ల భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ సూచించింది. రుతుపవనాలు రాష్ట్రం మీదుగా సోమవారం మహారాష్ట్రలోని నాసిక్, సుకుమా తదితర ప్రాంతాలకు సైతం విస్తరించాయి. దీంతో అటు దక్షిణ మహారాష్ట్ర నుంచి తెలంగాణ, ఉత్తర కర్ణాటక, దక్షిణ ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఒడిశా, కోస్తా ఆంధ్ర ప్రాంతాల్లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడా భారీ నుంచి అతిభారీ వర్షాలు నమోదవుతాయని వాతావరణ శాఖ వివరించింది. రాష్ట్రంలోని హైదరాబాద్ జిల్లాతో పాటు పరిసర జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదు కావొచ్చని తెలిపింది. యాదాద్రి-భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి, ఖమ్మం, మహబూబాబాద్, నారాయణ్‌పేట, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు నమోదవుతాయని హెచ్చరించింది. వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో జీహెచ్ఎంసీ హెల్ప్ డెస్క్ (ఫోన్ నంబర్లు: 040-21111111, 9001136675)ను ఏర్పాటు చేసింది.

# విచారణకు హాజరయ్యే వారు అఫిడవిట్లు ఫైల్ చేయాలి

మొదటి పేజీ తరువాయి

అఫిడవిట్లు ఇస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కాళేశ్వరం కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ చెప్పారు. మంగళవారం జలసౌధలో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఇవాళ 20 మందితో సమావేశమైనట్టు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన, తెలిసిన అంశాలన్నింటినీ అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని చెప్పామని అన్నారు. జూన్ 10,11 ఇంజినీర్లతో సమావేశమైనట్టు తెలిపారు. జూన్ 12 నుంచి ఏం చేయాలనేదానిపై జాబితాను సిద్ధం చేస్తామని అన్నారు. త్వరలో నిర్మాణ సంస్థలనూ విచారణకు పిలుస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో అధికారుల పేర్లు ఉంటే వారికి కూడా నోటీసులు ఇస్తామని ఘోష్ వెల్లడించారు. బ్యారేజీలు సరిగా పనిచేస్తే ప్రజలకు ఎంతో లాభం జరుగుతుందని అన్నారు. ఎక్కడో ఏదో తప్పుడు లెక్కల వల్ల ఇలా జరిగినట్టు అనిపిస్తోందని తెలిపారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# తెల్లోళ్లపైకి తొలి ఆదివాసీ బాణం

బిర్సాముండాని ఒక సైంటిస్టుగా చూడాలని కోరికతో తండ్రి నాటి బీహార్‌లోని చోటానాగ్ పూర్ సమీపంలోని 'ఉలిహటు' క్రిస్టియన్ మిషనరీ స్కూల్లో చేర్పించాడు. ఆ బడిలో చదవాలంటే క్రైస్తవుడిగా మారాలనే నిబంధన ఉండటంతో తండ్రి ముండాకి కూడా మతం మార్చి రికార్డుల్లో బిర్సా దేవిడ్‌గా నమోదు చేశారు. ఒకరోజు హాస్టల్ సిబ్బంది వండిన పశువుల మాంసాన్ని భుజించనని తిరస్కరించాడు. అప్పట్లో క్రిస్టియన్ మిషనరీలు చేసే మోసాలను బాల్యంలోనే పసిగట్టిన బిర్సా ముండా తిరిగి హిందూ మతాన్ని స్వీకరించాడు. జీవి తంలో మొదటి ఆందోళనను క్రిస్టియన్ మిషనరీల ఆగడాలపైనే ప్రకటించాడు. భారతదేశంలోని ఆదివాసీ ప్రజల తొలిపోరాట స్ఫూర్తి ప్రదాత బిర్సాముండా. బ్రిటీష్ పాలనను వ్యతిరేకించిన బిర్సా తొలి 'స్వయం పాలన' నినాదం ఆయనసొంతం. బిర్సాముండా పోరాట జీవన గమనం(18751900) కాగా తెలంగాణలో నైజాం నవాబులను ఎదురించిన కుమ్రంభీం పోరాట జీవన కాలం (1901 -1940)లో సమీప సారూప్యత కన్పిస్తుంది. ఇద్దరి పోరాట పంథా పరాయి పాలనను ధిక్కరించే 'స్వయం పాలన' నినాదం ఒక్కటే. బిర్సాముండా ఈశాన్య రాష్ట్రాలలో ఆంగ్లేయులపై రణభేరి మ్రోగిస్తే, కుమ్రంభీం తెలంగాణలో నైజాములు, రజాకార్లపై తుడుం మ్రోగించాడు. ఆనాటి ఆదివాసీ పోరాట వీరుల చరిత్రను, విజయ గాథలను స్వతంత్ర భారతదేశం ఇప్పుడిప్పుడే గుర్తింపు తెస్తోంది. 2021 నుండి బిర్సాముండా జయంతిని జనజాతీయ గౌరవ దినోత్సవంగా గుర్తించడంతో 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇన్నేళ్ళకైనా ఒక గిరిజన ఆదివాసీ యోధునికి గౌరవం దక్కడం హర్షించదగినది.

దేశంలోని ఆదిమ అణగారిన వర్గాలకు పోరాట భావాలను రగిలించిన తొలి వ్యక్తి బిర్సాముండా. బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా బీహార్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో ఆదివాసీల రాజ్యాన్ని తేవటానికి సమర శంఖం పూరించాడు. తెల్లోళ్లను తరిమేయటమే జీవిత లక్ష్యంగా బీహార్ గిరిజన ప్రాంతంలోని దోమారి కొండల్లో 18861894 మధ్య విప్లవం నడిపాడు. ముండా తెగకు చెందిన సుగుణ, కార్మిహాలు దంపతులకు ఉలిహటులో 1875 నవంబర్ 15న పుట్టిన ఈ యోధుడు భూమి కోసం, భుక్తి కోసం, ఆదివాసీల అటవీ హక్కుల కోసం చివరి శ్వాస వరకు ఉద్యమించాడు. బిర్సా ముండా ఆదివాసీల ప్రయోజనాల కోసం శ్రమిస్తూనే పేదరికంతో బాధపడుతున్న వర్గాలను ఆదుకోవటానికి శక్తి మేరకు కృషి చేశాడు. ఆరోగ్యం బాగాలేని స్థానికులకు ప్రకృతి వైద్యం అందించాడు. బీహార్, చత్తీస్‌గఢ్ ప్రజలకు బిర్సా సేవా గుణం సాక్షాత్తూ భగవత్ స్వరూపమే. ఇండియాలో ఇతర మతాలు బలోపేతం కావటాన్ని జీర్ణించుకోలేకపోయిన బ్రిటిష్ పాలకులు బిర్సాముండాని ఛోటానాగ్పూర్ ప్రాంతంలో 1895 ఆగస్టు 25న అరెస్ట్ చేసి రెండేళ్లకు పైగా జైల్లో ఉంచారు. జైలు నుంచి బయటకు వచ్చాక బిర్సా ముండా తన తెగ ప్రజలకు నైతిక విలువలను, హిందూ మతాన్ని ఆచరించాల్సిన అవసరాన్ని వివరించాడు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను పాటించాలని సూచించాడు. స్వయంగా నుదుటన బొట్టు పెట్టుకొని, వీపున జంధ్యం ధరించాడు. ఆ రోజుల్లో తెల్లోళ్లు, వాళ్ల తాబేదార్లు ఆదివాసీల సాగు భూములకు పన్నులు విధించేవారు. వాటిని కట్టకపోతే ఆ భూములను జమీందారీ భూములుగా మార్చేవారు. దీంతో చాలా మంది ప్రజలు అస్సాంలోని తేయాకు తోటల్లో కూలి పనుల కోసం వలసవెళ్లేవారు. దీన్ని గమనించిన బిర్సా ముండా వనజీవులందరినీ సమావేశపరిచి, బ్రిటిష్‌వాళ్ల కప్పాలపై తిరుగుబాటు జెండా ఎగరేశాడు. తెల్లోళ్లను తరిమికొట్టాలని పిలుపునిచ్చాడు. అనుచరులతో కలిసి బాణాలు ధరించి 1899 డిసెంబర్ 24న భారీ 'ఉల్ గులాన్' (తిరుగుబాటు ర్యాలీ) నిర్వహించాడు. హిందువులతోపాటు ముస్లింలు కూడా ఆయన నాయకత్వానికి మద్దతు తెలిపి వెంట నడిచారు. ఇదంతా నూనూగు మీసాల యువకుడిగా ఉన్నప్పుడే బిర్సా సాహసించాడు. ఈ చర్యలను గమనించిన బ్రిటిష్ ప్రభుత్వం కుట్ర చేసి 1900 సంవత్సరం ఫిబ్రవరి 3న బంధించి రాంచీ జైలుకు తరలించింది. అక్కడ గుట్టుచప్పుడు కాకుండా విషప్రయోగం చేసి బలితీసుకుంది. దీంతో.. పట్టుమని పాతికేళ్లు కూడా నిండని వయసులోనే దేశాన్ని పరాయి పాలన నుంచి విడిపించటం కోసం పరితపించిన ఒక ఆశాజ్యోతి బందిఖానాలో నాలుగు గోడల మధ్య 1900 జూన్ 9న ఆరిపోయింది. అనంతర కాలంలో బిర్సా స్ఫూర్తితో ముండా, ఒరియాన్, సంతాల్ తెగలు హక్కులను సాధించుకున్నాయి. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన గిరిజనులకు స్వయం పాలనాధికారం రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ ద్వారా లభించింది. తర్వాత వందేళ్లకు (2000) నవంబర్ 15న ఆయన జయంతి నాడే దేశంలో 28వ రాష్ట్రంగా జార?ండ్ కూడా ఏర్పడింది. జార?ండ్ రాజధాని రాంచీలో బిర్సాముండా పేరిట ఒక యూనివర్సిటీని, విమానాశ్రయానికి పేరును, ఇతర ప్రభుత్వ సంస్థలను నెలకొల్పింది. బిర్సా ముండా నాటి బీహార్‌లోని దొమారీ హిల్స్ నుండి తన పోరాటాన్ని అప్పటి బ్రిటిష్ పాలకులపై యుద్ధం ప్రకటించాడు. దీంతో బిర్సా ముండా పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ఇక్కడి కొండల్లో ఓ స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేసి స్మరించుకుంటున్నారు.

# విద్య సర్వేతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిషన్ ఏర్పాటు

**- జిల్లాలో ప్రజా ప్రతినిధులను అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలి**

**- ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 11(తీన్మార్ న్యూస్): జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టరు హనమంత్ కే. జెండగే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు మాట్లాడుతూ అందరికీ విద్యావకాశాలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమీషన్ ను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ బడుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి ప్రభుత్వ బడులను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో భర్తీలను డిప్యుటేషన్, బదిలీల ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు పనులను పరిశీలిస్తూ మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని, ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పాఠశాలలను రేపటి నుండి తిరిగి ప్రారంభిస్తామని, వారి చేతుల మీదుగా విద్యార్థులకు డ్రెస్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ప్రభుత్వ బడుల బలోపేతానికి, వసతులకు మండలానికి ఒక కోటి రూపాయల నిధులు ఇచ్చారని, అందుకు తగినట్లుగా పనులు పూర్తి చేయాలని, అన్ని వసతులతో విద్యార్థుల సంఖ్య పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. విద్యాశాఖ మీద ప్రత్యేక సమీక్ష నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టరును కోరారు. గ్రామ పంచాయితీ పనులు పురోగతిలో ఉన్నవి వెంటనే పూర్తి చేసుకోవాలని, వర్షాలు ప్రారంభమైనందున రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, ఎస్టిమేషన్స్ వేసి అనుమతుల కోసం పంపాలని, శాంక్షన్ అయిన పనులను పూర్తి చేసుకోవాలని, గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని, పంచాయితీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చేయాలని, మిషన్ భగీరథ పనులు అతి ప్రాముఖ్యతగా భావించి పూర్తి చేసుకోవాలని, ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సమస్యలు లేకుండా చేయాలని, పైప్ లైన్ల లీకేజీలను అరికట్టాలని, పాఠశాలలు ప్రారంభం అవుతున్నందున విద్యార్థుల సౌకర్యం కోసం మారు మూల ప్రాంతాలలో ఆర్.టి.సి. బస్సులను నడపాలని, అలాగే ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకం క్రింద ఉచిత ఆర్ టిసి బస్సు సౌకర్యం మహిళలు ఉపయోగించుకునేలా చుడాలని, ఆర్టీసి బస్సులు అన్ని స్టేజిలలో ఆపాలని ఆర్టిసి డిపో మేనేజరును ఆదేశించారు. అధికారులు ప్రభుత్వంలో ఒక భాగమని, ఈ ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తున్న దని, అధికారుల పాత్ర గణనీయంగా ఉంటేనే ప్రభుత్వం ముందుకు సాగుతుందని, కష్టంతో కాకుండా ఇష్టంతో పనులు చేసుకుందామని, వర్షాలు వస్తున్నందున జబ్బులు ప్రారంభమవు తాయని, గ్రామాలలో పారిశుద్య, తదితర పనులలో జిల్లా మొదటి స్థానంలో వుంటుందనే సంకేతం ఇవ్వాలని, జిల్లాకు మంచిపేరు తెస్తారని ఆశిస్తున్నానని, జిల్లా కలెక్టరు అన్ని శాఖలతో పనులు తీసుకోవాలని, ఎవరైనా పనిచేయకపోతే ఖచ్చితంగా యాక్షన్ తీసుకోవాలని, ప్రజా ప్రతినిధులందరూ అధికారులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుదామని అన్నారు.





### భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

మాట్లాడుతూ విద్యా విధానంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని, విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి 2 వేల కోట్లు కేటాయిస్తామని వాగ్దానం చేశారని తెలిపారు. శాసనసభ్యులకు ప్రత్యేక అభివృద్ధి పనుల క్రింద పది కోట్లు ఇస్తే అందులో 2 కోట్లు పాఠశాలల అభివృద్ధికి కేటాయించడం జరిగిందని తెలియచేస్తూ పాఠశాలల అవసరాలకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అన్ని పాఠశాలలను సమానంగా అభివృద్ధి చేయాలని, వసతులు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలని తెలిపారు. జూలూరు, సంగెం, సూరెపల్లి బ్రిడ్జిల పనులు, వలిగొండ మూసీ మీద మరమ్మత్తులు, భువనగిరి చిట్యాల రోడ్డు 4 వరుసలుగా మార్చడం, గ్రామాలలో లింక్ రోడ్ల మరమ్మత్తులు, వలిగొండ, పారుపల్లి, బీబీనగర్ రోడ్ల పనులు, అలాగే బునియాదిగాని కాలువ, పిన్నాయిపల్లి, ధర్మారెడ్డి కాలువలు, సాగునీటి పనులకు ప్రతిపాదనలతో నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.



### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి విద్య మీద ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రతి పల్లెలో పాఠశాల ఉండాలని వారి ఉద్దేశ్యమని, అందుకోసమే మూతబడిన బడులను తెరవాలని ఆదేశించారని, ప్రభుత్వ కార్యక్రమాలలో అధికారులు ప్రజాప్రతినిధులను వంద శాతం భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ ప్రభుత్వం రోడ్లకు ప్రాముఖ్యత ఇచ్చిందని, మోత్కూర్, అడ్డగూడూరు మండలాలలో రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి టెండర్ కాని పనులను టెండర్ పిలవాలని, పనులు చేపట్టాలని, అలాగే మరమ్మత్తులను గుర్తించి ప్రతిపాదనలు ఇస్తే సంబంధిత మంత్రుల దృష్టికి తెచ్చి పనులు చేపడతామని తెలిపారు. మోత్కూర్ మున్సిపాలిటీ సంబంధించి పబ్లిక్ హెల్త్ పనులలో నిర్లక్ష్యం వహించవద్దని, డ్రైనేజీ, లైటింగ్ పనులను పూర్తి చేయాలని, అలాగే హెల్త్ సబ్ సెంటర్ను పూర్తి చేయాలని, మోత్కూర్ ఆసుపత్రిని 30 బెడ్ ఆసుపత్రిగా మార్చాలని, పోస్ట్ మార్టమ్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందుకోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని జిల్లా కలెక్టరును కోరారు. సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి, ఎంపిపి సభ్యులు మాట్లాడుతూ వానాకాలం సాగు ప్రారంభమవుతున్నందున విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని, వ్యవసాయ అధికారులతో రైతులకు పచ్చిరొట్ట ఎరువుపై అవగాహన కలిగించాలని, రైతుల క్షేమం కోరి మూసీ పరివాహకంలో పండే వరి పంటను మిల్లర్లు కొనేలా చర్యలు తీసుకోవాలని, ఈదురు గాలులకు మామిడికాయలు, నిమ్మకాయల పంట నష్టం అంచనాలను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి రైతులను ఆదుకోవాలని సూచించారు. ఏకోపాధ్యాయ పాఠశాలలో అన్ని సబ్జెక్టులను బోధించేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలతో పాఠశాలల వసతులను ఎప్పటికప్పుడు గమనించి పనులు పూర్తి చేయించాలని, పాఠశాలలు తిరిగి ప్రారంభం అవుతున్నందున పిల్లలకు పరిశుభ్రత, పారిశుద్య చర్యలతో శుచిగా, శుభ్రంగా మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేయించాలని, రోడ్ల మరమ్మత్తులను చేపట్టాలని, మిషన్ భగీరథ పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో త్రాగునీటి వసతి కల్పించాలని, మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలని, గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతతో ఉండాలని, కొలనుపాక పర్యాటక ప్రాంతం కాబట్టి ఆలేరు కొలనుపాక హైలెవల్ బ్రిడ్జి పనులు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయం, పౌర సరఫరాలు, విద్య, పంచాయితీ రాజ్, రోడ్లు భవనాలు, నీటిపారుదల, మిషన్ భగీరథ, ఉద్యానవనం, గ్రామీణాభివృద్ధి, వైద్యం, వివిధ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు కార్యక్రమాల అమలు, లక్ష్యాలను, ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కే.గంగాధర్, పి.బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీకూ నాయక్, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి కొండంత అండ

**- రూ.10000/- రూపాయలు అందజేసిన**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 11(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన మేడి రఘుపతి (55) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. విషయం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయి





కుమార్ గౌడ్ కి తెలియజేయగా వెంటనే స్పందించి నేనున్న అని ముందుకు వచ్చి మృతుడి కుటుంబానికి కొండంత అండగా నిలిచి, ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి మృతదేహానికి నివాళలర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ. 10000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి లింగయ్య, గోగు హరిప్రసాద్, కునూరు రాజు, కునూరు బక్కులు, కడారి దేవుడు, కునూరు సుదర్శన్, బౌకాని నరేష్, కునూరు నరహరి, మేడి అంజి, మేడి నర్సింహా, రాంబాబు, మేడి కృష్ణ, మేడి స్వామి, బొడ్డుపల్లి లింగయ్య, జెల్ల శ్రీనివాస్, వనం నర్సింహా, గోగు హరి ప్రసాద్, మేడి హరి ప్రసాద్, ఎస్కే మొహిన్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం పరిశీలన



అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గౌరెల్లి గ్రామంలో 191 సర్వే నంబర్ లో ల్యాండ్ కన్వర్షన్ లేకుండా జీం2 అక్రమ పర్మిషన్ తో, జీం3 నిర్మాణం చేశారు. ల్యాండ్ కన్వర్షన్ లేకుండానే గత పంచాయతి కార్యదర్శిలతో 2 సంవత్సరాల క్రితం అగ్రికల్చర్ ల్యాండ్ లో ఇంటి నిర్మాణం కోరకు అక్రమ పర్మిషన్ లు తీసుకున్నారు. దీనిపై స్థానికులు పదుల సంఖ్య లో అధికారులకు ఫిర్యాదు చెయ్యడంతో మంగళవారం రోజు డిఎల్పిఓ మంద సాధన వచ్చి పరిశీలించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపిఓ వినోద, పంచాయతి కార్యదర్శి శశిధర్, ఎంపిటిసి గ్యార బాల లింగ స్వామి, బిఎస్పి ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ, చంచల దన్ రాజ్, చంచల చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

బాల్యం పిల్లల హక్కు! పిల్లలపై పని భారం వద్దే వద్దు!!

అన్ని రంగాలలో బాలకార్మికతను నిర్మూలిద్దాం
బాలల విద్యా హక్కును రక్షిద్దాం
ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం
జూన్-12-2024

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.మాధవీలత**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 11(తీన్మార్ న్యూస్): "ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం" సందర్భంగా నేడు ఉదయం 09 గంటలకు భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. మాధవీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం, యాదాద్రి భువనగిరి జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆద్వర్యంలో "బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన" కోసం సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సదస్సులో ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, వ్యాపారులు, వివిధ కర్మాగారాల యాజమాన్యాలు, ప్రజలు పాల్గొని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాలల హక్కుల పరిరక్షణ కోసం, బడి ఈడు పిల్లలు బడిలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు.

# గుంటిపల్లి గ్రామంలో బోరు వేయించిన బిజెపి నాయకులు



ఆత్మకూరు, జూన్ 11(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, గుంటిపల్లి గ్రామంలో ఎంపీ ఎలక్షన్లో బిజెపి పార్టీ ఇచ్చిన మాట ప్రకారం మహబూబ్నగర్లో ఎంపీ డీకే అరుణమ్మ గుంటీపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర బోరు వేయిస్తానని మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మ ఆదేశాల మేరకు బిజెపి పార్టీ నాయకులు బంగ్లా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మోటార్ బోర్ వేయించి దానిని ప్రారంభించారు అనంతరం గ్రామంలోని లింగమయ్య పండుగ వేడుకల్లో పాల్గొని లింగమయ్యకు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల రాజు ఎద్దుల ఎల్లన్న, డ్రైవర్ రాములు, మనోహర్, మహాదేవుడు, భాస్కర్, శేఖర్, బిజెపి పార్టీ నాయకులు గ్రామ బిజెపి పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మోడీ ప్రమాణ స్వీకారం

**- మరుసటి రోజే పీఎం కిసాన్ నిధులు విడుదల**

**- ఇప్పటికీ రైతు భరోసా డబ్బులు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం**



ఆత్మకూర్, జూన్ 11(తీన్మార్ న్యూస్): భారత ప్రధానిగా ముచ్చటగా మూడో సారి ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే రైతు పక్షపాతి అయినా భారత ప్రధాని నరేంద్రమోడీ 17వ విడత కింద దేశంలోని 9.3 కోట్ల మందికి రూ 20వేల కోట్ల పీఎం కిసాన్ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం హర్షించదగ్గ విషయం అని బిజెపి ఎస్సీ మోర్చా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెల్లి రాము తెలిపారు. అలాగే రాబోవు అయిదేళ్లలో దేశం మరింత అభివృద్ధి దశలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ వచ్చి వారం రోజులు అవుతున్న కూడా రైతులకు రైతు భరోసా కింద నిధులు జమ చేయడం లేదని విమర్శించారు. అలాగే కేవలం దేశంలోని రైతుల సంక్షేమం కసం మోదీ సర్కార్ కట్టుబడి ఉందని అందుకే తొలి సంతకం వారికి సంబంధించిన దస్త్రంఐ చేశారని, రాబోవు రోజుల్లో మరింత సాయం అందజేస్తారని బిజెపి ఎస్సీ మోర్చా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి తెలిపారు.

# ప్రైవేట్ స్కూల్లో ఫీజులు నియంత్రణ చేపట్టాలి

ఆత్మకూర్, జూన్ 11(తీన్మార్ న్యూస్):ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రైవేట్ స్కూల్లో ఫీజులు నియంత్రణ చేయాలని ప్రభుత్వ స్కూల్లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లేని ఆత్మకూరు మండలం కమిటీల ఆధ్వర్యంలో మండలంలోని ప్రైవేట్ స్కూల్లో అధిక పేజీలను అరికట్టాలని విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆత్మకూర్ మండల విద్యా అధికారి భాస్కర్ సింగ్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండలంలోని ప్రైవేట్ స్కూల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని పుస్తకాలు, దుస్తుల పేరుతో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, వీటిని అరికట్టాల్సిన బాధ్యత ఎంఈఓ పైన ఉందని వీటిని అరికట్టడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్ రాజు, సిపిఐ మండల నాయకులు కే మోష, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



మండల కార్యదర్శి ప్రసాద్, భీమన్న, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలలో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవాలు

**- శివాలయంలో శివలింగానికి ఘటాభిషేకం**

**- గుండాలమ్మ తల్లికి బోనాల మహోత్సవం**

**- వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం**

**- 5000 మందితో సామూహిక అన్నదాన కార్యక్రమం**



గరిడేపల్లి, జూన్ 11(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండల కేంద్రంలో దేవాలయాలలో ద్వితీయ వార్షికోత్సవ మహోత్స వాలు ఘనంగా జరిగాయి. 2022 జూన్ 4 జేష్ఠ శుక్ల పంచమి రోజు విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభం ప్రతిష్టాపన జరిపిన దేవాలయాలలో నేటికీ తిథి ప్రకారం రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమా లలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న గుండాలమ్మ తల్లి దేవాలయం లో వేకువ జామున ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ప్రతి ఇంటి నుండి ఆడపడుచులు బోనాలు వండుకొని ఊరేగింపుగా భక్తి భావంతో, మేళతాళాలతో, డీజే చప్పులతో, కోలాట బృందాలతో, ప్రభ బండ్లతో ఊరేగింపుగా అమ్మవారి దేవాలయం వద్దకు వచ్చి బోనాలను సమర్పించినారు. స్థానిక శివాలయంలో ఘటాభిషేకం (శివ లింగం, మూలవిరాట్ పూర్తిగా నీటిలో మునిగే విధంగా) నిర్వహిం చారు. ఈ ఘటాభిషేకానికి గ్రామంలోని ప్రతి ఇంటి నుండి నీళ్ల బిందె లకు అలంకరణ చేసుకొని ఊరేగింపుగా వచ్చి అభిషేకం చేశారు. అనంతరం సాయిబాబా గుడి వద్ద ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణమహోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం పైడిమర్రి ఫంక్షన్ హాల్లో దాతలసహకారంతో సామూహిక అన్నదానకార్యక్రమం నిర్వహించారు. సుమారు 5000 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.






# బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ**

ములుగు, జూన్ 11 (తీన్మార్ న్యూస్): బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలని స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ విద్య శాఖ అధికారి పణిని, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్ లతో కలిసి జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులతో బడిబాట కార్యక్రమం పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి .శ్రీజ మాట్లాడుతూ విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని,శక్తి వంచన లేకుండా పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు. గ్రామాలలో బడి మానేసే విద్యార్థి సంఖ్య తగ్గించాలని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని తెలిపారు. ఈ



సమావేశంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు రాజు, సాంబయ్య, రమాదేవి, మల్లారెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు, దివాకర్, సురేందర్, సాంబయ్య, వెంకటేశ్వర్లు, రాజేష్ జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చనిపోయాడనుకొని పోలీసులకు ఫోన్ చేసిన స్థానికులు

**శవాన్ని బయటికి తీద్దామని దగ్గరకు వచ్చిన పోలీసులు షాక్**

హన్మకొండ, జూన్ 11 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా పరిధిలోని రెడ్డిపురం కోవెలకుంటలో ఓ వ్యక్తి మంగళవారం ఉదయం ఏడు గంటల నుంచి 12 గంటల వరకు నీటిలోనే ఉన్నాడు. అది గమనించిన స్థానికులు కేయూ పోలీసులకు, 108 సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది, పోలీసులు ఆ వ్యక్తి మృతి చెంది ఉంటాడని బయటికిలాగి చూస్తే బ్రతికే ఉన్నాడు ఆ వ్యక్తి. అతడు నెల్లూరు జిల్లా కావలికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. 10 రోజుల నుండి గ్రానైట్ క్వారీలో 12 గంటలు సేపు ఎండకి పని చేసి తట్టుకోలేక నీటిలో సేదతీరడానికి వచ్చానని పోలీసులకు తెలిపాడు.



# సుదర్శన్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్

***- రూ. 10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేత***





భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 11(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కునూరు సుదర్శన్ (57) సోమవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్ వెంటనే స్పందించి నేనున్న అని ముందుకు వచ్చి మృతుడి కుటుంబానికి, ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబాన్ని ఓదార్చి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ. 10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి లింగయ్య, గోగు హరిప్రసాద్, కునూరు రాజు, కునూరు బక్కులు, కడారి దేవుడు, కునూరు సుదర్శన్, బౌకాని నరేష్, కునూరు నరహరి, రాంబాబు, బొడ్డుపల్లి లింగయ్య, జెల్ల శ్రీనివాస్, వనం నర్సింహా, మేడి హరి ప్రసాద్, ఎస్కే.మొహిన్, తదితరులు పాల్గొన్నారు.

# గుంటీపల్లి గ్రామంలో లింగమయ్య పండుగ పాల్గొన్న ఎమ్మెల్యే

ఆత్మకూర్, జూన్ 11(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, గుంటిపల్లి గ్రామంలో రెండు రోజుల నుంచి ప్రారంభమైన లింగమయ్య పండుగ లో ముఖ్య అతిథిగా విచ్చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆయన పాల్గొని లింగమయ్య ఆలయం దగ్గర ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, మక్తల్ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్, డైరెక్టర్ కే రాములు, వెంకట్ నర్స్, పెద్ద హన్మంత్, చిన్న హన్మంత్, ఎద్దుల ఆంజనేయులు, బండాలన్న, ఎద్దుల మాసన్న, డ్రైవర్ మాసన్న, కుమారి వెంకటేష్, సత్య రెడ్డి, దేవరపల్లి సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పలువురు పాల్గొన్నారు.



# పనిచేయని అధికారులు ఉండడం మా దురదృష్టం

**- నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం**

**- చెరువు కట్ట మరమ్మత్తుకై నిధులు మంజూరు చేయండి**

**- జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య విజ్ఞప్తి**



వెంకటాపూర్, జూన్ 11 (తీన్మార్ న్యూస్): గత వర్షాకాలంలో తీవ్ర వర్షాలకు కేశవాపూర్ చెరువు కట్ట తెగిపోయేంత ప్రమాదకర స్థితికి వచ్చిన సందర్భంలో ఇరిగేషన్ అధికారులు పర్యటించి రిపోర్టు తీసుకున్నారు. అయినప్పటికీ మళ్లీ వర్షాకాలం సమీపిస్తున్న వేళ ఇప్పటివరకు చెరువు కట్టకు ఎలాంటి మరమ్మత్తు చేయకపోవడం నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యమేనని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం, ప్రజల సంక్షేమం కోసం పని చేయాల్సిన అధికారులు జాప్యం, అలసత్వం చేయడం వల్ల వందలాది ఎకరాల భూముల రైతులు పంటలు పండించుకునే పరిస్థితులలో లేరని, తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. సకాలంలో నివేదికలు ఇవ్వకుండా నిధులు మంజూరు చేయడంలో విఫలం చెందారని రైతుల కోసం పనిచేయని ఇలాంటి అధికారులు ములుగు జిల్లాలో ఉండడం మా దురదృష్టం అని అన్నారు. గతంలో కూడా కేశవాపూర్ గ్రామంలో రైతులకు సంబంధించిన తుమ్మలకుంట అక్రమ బావి విషయంలో లోకాయుక్త కోర్టు బావిని కూడుపాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. అధికారుల విచారణలో ఆ అక్రమబావి వల్ల ఆయకట్టు రైతులు నష్టపోతున్నారని, ఇది చట్ట విరుద్ధమని బావికి సంబంధించిన రైతులే ఒప్పుకున్నప్పటికీ అధికారులు మాత్రం న్యాయస్థానాలకు తప్పుడు నివేదికలు ఇచ్చారని డాక్టర్ మొగుల్ల భద్రయ్య పేర్కొన్నారు. మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కేశవాపూర్ ఊరచెరువు కట్ట మరమ్మతుకు నిధులు మంజూరు చేసేలా మరియు వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి హృదయపూర్వక విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచేల చూడాలి

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ**

ములుగు, జూన్ 11 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ జంగాలపల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించి గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామాలలో ప్రత్యేకంగా



విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను ఏర్పాటుచేసి విద్యార్థుల సంఖ్య గ్రామాలలో ఉండే విద్యార్థుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పణిని, ఎంఈఓ శ్రీనివాసులు, ఎంపీడీవో రామకృష్ణ , పంచాయతీ కార్యదర్శి తిరుపతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామోజీ రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, జూన్ 11(తీన్మార్ న్యూస్): ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీ రావు కుటుంబ సభ్యులను రామోజీ ఫిలిం సిటీలోని వారి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం రోజు పరామర్శించారు. రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రాజ్ ఠాకుర్, రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ,టిపిసిసి జనరల్ సెక్రెటరీ చిలుక మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నిష్పక్షపాతంగా బెస్ట్ అవైలబుల్ స్కీం

## పాఠశాల సీట్ల కేటాయింపు

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ



ములుగు, జూన్ 11 (తీన్మార్ న్యూస్): నిష్పక్షపాతంగా బెస్ట్ అవైలబుల్ స్కీం పాఠశాలల సీట్లు కేటాయించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి తుల రవి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కీం లో సీట్ల కేటాయింపుకు లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా పరిధిలో షెడ్యూల్ కులాల బెస్ట్ అవైలబుల్ స్కీం పాఠశాలలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్నా విద్యార్ధులు వారి తల్లిదండ్రుల సమక్షంలోనే లక్కీ డ్రా ద్వారా 2024 – 25 విద్యా సంవత్సరానికి గాను ఒకటవ తరగతి లో 20 మంది విద్యార్ధులకు సీట్లు కేటాయించామని వీరిలో 11 మంది బాలికలు, 09 మంది బాలురు ఉన్నారని, ఐదవ తరగతిలో 22 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించామని వారిలో 11 మంది బాలికలు, 11 మంది బాలురు ఉన్నారని మొత్తం జిల్లా వ్యాప్తంగా 42 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించమని తెలిపారు. అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి తుల రవి మాట్లాడుతూ షెడ్యూల్ కులాల విభాగంలో జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీం లో భాగంగా ములుగు మండలంలోని అరవింద పాఠశాల, సాధన పాఠశాల, మంగపేట మండలంలోని ఆదర్శ పాఠశాలలలో 2024–25 విద్యా సంవత్సరానికి ఒకటవ తరగతి, ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం జిల్లా వ్యాప్తంగా 110 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని వారిలో 42 మంది విద్యార్థులకు లక్కీ డ్రా ద్వారా సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, జాకారం గురుకుల కళాశాల ప్రిన్సిపల్ జె.యాదగిరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్



పరకాల, జూన్ 11 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపాలిటీ ఒకటో వార్డులోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ హాజరై బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, విద్యార్థులు ప్రభుత్వం అందించే వివిధ పథకాలను పొందుకొని చదువులో నైపుణ్యత పెంపొందించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చక్రవర్తుల మధుసారు, ఉపాధ్యాయులు దయ్యాల సదయ్య, సరళ, స్వామి, పద్మ, కల్పన, రమ, శారద, నాగరాజు సారంగపాని, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా భవన్‌ను మంత్రి సీతక్క ఆకస్మిక సందర్శన..

## ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ




మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌ను పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఈ రోజు ఆకస్మికంగా సందర్శించారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ డ్రైవర్ కమ్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలల్లో పెరిగినందున ప్యాకేజీ పెంచాలని కోరారు. అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 702 దరఖాస్తులు నమోదయ్యాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 219 దరఖాస్తులు, మున్సిపల్ శాఖకు సంబంధించి 54, హెూం శాఖకు సంబంధించి 52, హౌసింగ్ శాఖకు సంబంధించి 44, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 46, ఇతర శాఖలకు సంబంధించి 287 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు దివ్య, ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలి

### జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

సిద్దిపేట: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 14 ఫిర్యాదులు వచ్చాయి వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా, వివిధ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జా దారుల పై చర్యలు తీసుకోండి

### ఎస్సీ ఎస్టీ జాతీయ కమిషన్ ను ఆశ్రయించిన బాధితులు

### కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించండి

### విలేకరుల సమావేశం లో వెంకటాయ పాలెం బాధితులు

ఖమ్మం: రఘునాధపాలెం మండలం, వి. వెంకటాయ పాలెం గ్రామం లోని సర్వే నెంబర్ 99 లో ఉన్న య1.15 కుంటల భూమిని ప్రభుత్వం దళితులకు ఇచ్చిందని, ఆ భూమిని కొందరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, గ్రామానికి చెందిన బాధితులు కాంపాటి రవి, తగరం కొండలరావు ఆవేదన వ్యక్తం చేశారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 1958లో జహీర్ అహ్మద్ అనే ఖమ్మం జిల్లా కలెక్టర్ సర్వే నెంబర్ 99 లో య 1. 15 కుంటల భూమిని కాంపాటి పెద్ద వీరయ్య, కాంపాటి మల్సూర్, తగరం నాగమ్మ, భర్త: వీరయ్య తో పాటు, మరో పది మంది దళిత కుటుంబాలకు ఉచితంగా భూమిని పంపిణీ చేశారని, దీనికి సంబంధించిన వివరాలు రెవెన్యూ రికార్డులలో అనగా పహాణిలో 'సర్కార్ ఆబాదీ' లో అని పొందుపరిచి ఉన్నదని తెలిపారు. ధరణి పోర్టల్ లో కూడా దళితులకు పంపిణీ చేసిన ఇళ్లస్థలాలు అని చూపిస్తున్నాయని, అటువంటి స్థలాన్ని గ్రామానికి చెందిన కుతుంబాక రాజ, కుతుంబాక రవీందర్, (లేటు) కుతుంబాక శ్రీహరి, (లేటు) కుతుంబాక మధుసూదన్ అనే వ్యక్తులు దౌర్జన్యంగా, డాక్యుమెంట్లు లేకుండా ఈ స్థలాన్ని ఆక్రమించి, ఇళ్ళు నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ళు నిర్మించ కూడదని వివి పాలెం గ్రామ కార్యదర్శి మూడు నోటీసులు ఇచ్చారని, పై విషయములన్నీ గ్రామ కార్యదర్శికి, ఎం.పీ.వోకి, తహసీల్దార్ కి, ఆర్డిఓ కి, డి.పి.ఓ కి, కలెక్టర్ గారికి తెలియ పరచినామని వారన్నారు. కాబట్టి ఖమ్మం జిల్లా మంత్రులు అందరికీ, ఎస్సీ కమిషన్ కి, సిసిఎల్ హైదరాబాద్ వారికి, తెలియపరచుటకు ఈ ప్రెస్ మీట్ పెట్టి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా జిల్లా మరియు రాష్ట్ర ప్రజలకు ఈ అన్యాయాన్ని తెలియ పరుస్తున్నామని వారన్నారు.

# ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి..

### జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



నిర్మల్: ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి, దరఖాస్తుల పరిశీలన చేపట్టి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి, రెవెన్యూ, వ్యవసాయం, కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, భూ సమస్యల వంటి అంశాలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయని సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీ.ఆర్.ఓ భుజంగ్ రావు, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం అవుతున్న జై స్వరాజ్ పార్టీ

హైదరాబాద్ : తెలంగాణలో ప్రజా సమస్యలపై పోరాటాలకు జై స్వరాజ్ సిద్ధం అవుతోందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ వచ్చి పదేండ్లు దాటిన ఇంకా మౌలిక సదుపాయాలైన విద్యా వైద్య ఉపాధి ప్రజలకు అందించే కార్యక్రమాలు ప్రభుత్వ చేపట్టలేదని ఆయన అన్నారు. ఇన్నాళ్లు టీఆర్ఎస్ మాయమాటలతో కాలయాపన చేస్తే, పచ్చి అబద్ధాలతో వచ్చే ఐదేళ్లు వెళ్లబుచ్చే పనిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లు కనిపిస్తోందని కేఎస్ఆర్ గౌడ్ వివరించారు. హైదరాబాద్లోని మెట్టు గూడ జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు సమస్యల పరిష్కారానికి కొత్త ప్రభుత్వం ఇంకా చర్యలు చేపట్టలేదని, ఎన్నికలు, బడ్జెట్ తదితర కారణాలు చూపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని కాసాని శ్రీనివాసరావు గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం జనానికి తేటతెల్లం చేయడానికి త్వరలో ఒక కార్యాచరణ చేపడుతున్న ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులను కేఎస్ఆర్ గౌడ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి యామిని లక్ష్మి, పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్ , పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు గోలుకొండ రత్నం, , తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుషరాములు గౌడ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రామ్మూర్తి, రాష్ట్ర నాయకుడు సుగూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ నిర్మాణానికి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



సిద్దిపేట : రైల్వే లైన్ నిర్మాణానికి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు..

సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ మరియు రైల్వే శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి మనోహరాబాద్– కొత్తపల్లి రైల్వే నిర్మాణంలో భాగంగా చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాల్లో పెండింగ్లో ఉన్న భూసేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నకోడూరు మండలం లోని పెద్ద కోడూరు, చిన్నకోడూరు, మాచాపూర్, గంగాపూర్, విఠలాపూర్ గ్రామాలు మరియు నారాయణరావుపేట మండలంలోని గుర్రాలగొంది, జక్కాపూర్ గ్రామాలలో మొత్తం 25 ఎకరాల 30 గుంటల భూమి ఇంకా రైల్వే నిర్మాణానికి సేకరించాల్సి ఉన్నందున ఆయా మండలాల తాసిల్దార్లు మరియు సిద్దిపేట ఆర్డీవో ప్రత్యేక శ్రద్ధచూపి త్వరగా భూసేకరణ చేసి రైల్వే అధికారులకు రైల్వే నిర్మాణం కోసం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట ఆర్డీవో సదానందం, రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ జనార్ధన్, సిద్దిపేట అర్బన్, నారాయణరావుపేట, చిన్నకోడూరు తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

### అధిక ఉత్పత్తి తోనే ఏరియా అభివృద్ధి

### మందమరి ఏరియా జిఎం మనోహర్

మందమర్రి : మందమర్రి ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు ఉద్యోగులు అనే తేడా లేకుండా అందరూ అంకితభావంతో పనిచేయాలని ఏరియా జిఎం మనోహర్ తెలిపారు. సోమవారం ఏరియాలోని శాంతి కానీ దానిని సందర్శించారు. గణికి సంబంధించిన ప్లాన్లను పరిశీలించారు. రోజువారీగా సాధిస్తున్న ఉత్పత్తి లక్ష్యాలను గని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద రహిత ఉత్పత్తి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అధికారులు ఉద్యోగులు విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని కోరారు. పని స్థలాలను పక్క పర్యవేక్షణ చేయాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి ఉద్యోగులు తీసుకువెళ్లాలని చెప్పారు. విధి నిర్వహణలో తొందరపాటు చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సమస్త మనది అనే భావనతో పని చేస్తే సత్ఫలితాలు సాధిస్తామని చెప్పారు. గనులలో ప్రమాదాల నివారణకు సంబంధించి పగడ్బందీ సాంకేతిక రక్షణ చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. సమిష్టి కృషితో ఉద్యోగు లు అధికారులు పరస్పరం సహకరించుకుంటూ విధినిర్వహణలో ముందుకు సాగితే అభివృద్ధికి ఏలాంటి డోకా ఉండదని చెప్పారు. అనంతరం గనిలో దిగి పని స్థలాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శాంతి కని ఏజెంట్ విజయ ప్రసాద్. గని మేనేజర్ సంజయ్ కుమార్ సి హ్నా. గ్రూపు ఇంజనీర్ బసవరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

### – పాఠ్య,నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించాలి

### – మండల ప్రత్యేక అధికారులు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాలను పరిశీలించాలి

### – జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

జగిత్యాల: పాఠశాలలు పునః ప్రారంభం కానున్న దృష్ట్యా తరగతి గదులు శుభ్ర పరచడం, మౌలిక సదుపాయాలు కల్పించడం జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం పాఠశాలల పునః ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించడం, పాఠ్య , నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరగాలని అన్నారు. అదేవిధంగా వసతి గృహాల్లో కూడా అన్ని శుభ్రం చేయించాలని, గత సంవత్సరం పాఠశాలలు ముగింపు సమయంలో మిగిలి పోయిన బియ్యం, తదితర సామాగ్రి ఈ సంవత్సరం వాడకుండా కొత్తగా ఇండెంటు సమర్పించి సరుకులు తీసుకోవాలనీ ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ, తదితర విద్యా సంస్థల జిల్లా అధికారులకు సూచించారు. పాఠశాలలు, విద్యాసంస్థలు, వసతి గృహాలు లో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ముందస్తు సరుకు తీసుకునే ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం లో విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఆయా మండలాల వారీగా, పాఠశాలల వారీగా పాఠశాలలు ప్రారంభ నాటికి పంపించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల్లో పర్యటించి పాఠశాలల పునః ప్రారంభం సమయంలో పాఠశాలలను తనిఖీ చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాలను పరిశీలించాలని సూచించారు. అదేవిధంగా మిషన్ భగీరథ సర్వే పనులను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దివాకర, పి.రాంబాబు, ఆర్డీఓ లు పి. మధుసూదన్, శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాలరాస్తున్న బీజేపీ సర్కార్

హైదరాబాద్: గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు 2005లో యూపీఏ హయాంలోనే జరిగిందని గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్ సుందరయ్యల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు సవాళ్లు అనే రాష్ట్ర సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గతంలో ఉపాధి కూలీలకు న్యాయం చేకూర్చడం జరిగిందని గుర్తు చేశారు. నేడు ఈ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం నీరుగారుస్తుందని మండిపడ్డారు. అంతేకాకుండా చట్టంలోని అంశాలను బిజెపి ప్రభుత్వం అణగదొక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు రాహుల్ గాంధీ గ్రామీణులకు ఉపాధి అవకాశాలపై ముగ్గు చూపడం జరిగిందని తెలిపారు. నేడు ప్రతి ఒక్కరూ కలిసి బిజెపి ప్రభుత్వంపై దాడి చేసి తమ హక్కులను పునరుద్ధరించుకోవాలని హితవు పలికారు.

# ప్రేమికురాలి మోసం తట్టుకోలేక....

నల్గోండ : ఎంతో గాఢంగా ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య తప్పు చేసిందని చూసి తట్టుకోలేక ఓ భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలాంటి వాళ్లు మన ఫ్యామిలీలో ఉండొద్దని వారిని మాత్రం వదలొద్దని చెబుతూ ఓ వ్యక్తి సూసైడ్ చేసుకున్నాడు. సూర్యపేట జిల్లా హుజూర్ నగర్‌లో జరిగిన ఈ దుర్ఘటన ఇప్పుడు సంచలనంగా మారింది.

సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన రంజిత్ ఫొటో గ్రాఫర్. పక్క గ్రామంలోనే యువతిని 14 ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీళ్లకు ఇద్దరు కుమార్తెలు. సాఫీగా సాగిపోతున్న వీరి జీవితంలోకి మూడో వ్యక్తి వచ్చాడు. అంతే మొత్తం మారిపోయింది. ఫ్యామిలీ కకావికలమై ఇంటి పెద్దనే కోల్పోయింది. రంజిత భార్య స్థానికంగా ఉండే ఓ వ్యక్తితో వివాహేతర సబంంధం పెట్టుకుంది. ఈ విషయం తెలుసుకున్న రంజిత్ ఆమెను మార్చేందుకు చాలా ప్రయత్నాలు చేశాడు. కానీ ఆమెలో మార్పు రాలేదు. ఈ విషయంపై ఇద్దరి మధ్య రోజూ గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ప్రతి రోజూ గొడవలు జరుగుతుండటంతో రంజిత్ భార్య ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈ ఘటనలో మరింత ఆందోళనకు గురయ్యాడు రంజిత. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య ఎందుకు ఇలా చేస్తుందో అర్థం కాక మానసింగా కుంగిపోయాడు. అద్దెకు ఉంటున్న ఇంటిని ఖాళీ చేశాడు. ఇద్దరి పిల్లల్ని తీసుకొని తన చెల్లి ఇంటికి వెళ్లిపోయాడు. అక్కడ కూడా భార్య గురించే ఆలోచించాడు. సడెన్‌గా తాము గతంలో ఉన్న ఇంటికి వచ్చాడు. అక్కడే ఉరి వేసుకొని చనిపోయాడు. అప్పటికే ఆ ఇల్లు ఖాళీగా ఉండటంతో దాన్ని ఎవరూ గమనించలేదు. సాయంత్రానికి ఆ ఇంటి నుంచి వాసన వస్తుండటంతో స్థానికులు గమనించారు. రంజిత్ డెడ్‌బాడీని చూసి షాక్ అయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి డెడ్‌బాడీని కిందికి దించి పోస్టు మార్టానికి పంపించారు. రంజిత్ చనిపోక ముందు ఓ వీడియోను షూట్ చేశాడు. దాన్ని వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకున్నాడు. ఆలస్యంగా స్నేహితులు దాన్ని చూశాడు. అప్పుడు అసలు విషయం వెలుగులోకి వచ్చింది. భార్య చేసిన మోసాన్ని భరించలేకపోతున్నానని... మర్చిపోలేకపోతున్నట్టు అందులో తెలిపారు. ఇద్దరు పిల్లల్ని సరిగా చూసుకోవాలని తమ్ముడికి అప్పగించాడు. తాను ఇక ఉండలేనంటూ చెల్లెలకు చెప్పిన విధానం అందర్నీ కంటతడి పెట్టిస్తోంది. తనను మోసం చేసిన భార్యను ఆమెతో సంబంధం పెట్టుకున్న వ్యక్తిని అసలు విడిచి పెట్టొద్దని మాత్రం చెప్పాడు. ఆ వీడియో ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. రంజిత్ భార్య, ఆమెతో సంబంధం పెట్టుకున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. అధికారికంగా ఎలాంటి సమాచారం మాత్రం పోలీసులు ఇవ్వలేదు. వారిని రహస్యంగా విచారిస్తున్నారని పోలీసుల వర్గాలు చెబుతున్నాయి.

# ప్రతి కార్యకర్తకు కంటి రెప్ప నేనౌతా..

### మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి.

జయశంకర్ భూపాలపల్లి: భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని బీ ఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా మారి కాపాడుకుంటానని తెలంగాణ తొలి శాసనసభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి అన్నాడు. చిట్యాల మండల కేంద్రంలోని బీ ఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ తల్లి వెంకటలక్ష్మి మృతి చెందగా సోమవారం దశదినకర్మను నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన సిరికొండ మధుసూదన చారి వెంకటలక్ష్మి చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు నాయకులను కలిసిన క్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల పట్ల కార్యకర్తలు నాయకులు ఎవరు కంగారు పడవలసిన అవసరంలేదని, ప్రస్తుత ప్రభుత్వ పాలన విధానాలన్నీ ప్రజలకు అర్థమవుతున్నాయని ఆయన తెలిపారు. పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసే వారు ఎవరు పార్టీలు మారారని కేవలం తమ స్వార్థం కోసం మాత్రమే కొంతమంది రకరకాల పార్టీలకు వెళ్లి తిరిగి వస్తుంటారని అలాంటి వారికి సమాజంలో ఎలాంటి విలువ దక్కదు అన్నారు. కష్టకాలంలో పార్టీతో కలిసి వచ్చిన వారిని మాత్రమే ప్రాణప్రదంగా చూసుకుంటామన్నారు ప్రతి కార్యకర్తకు కష్టాల్లో అండగా నిలుస్తామని తెలిపారు. బీ ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా స్పీకర్ గా గతంలో కొనసాగిన తను భూపాలపల్లిని జయశంకర్ జిల్లాగా మార్చడంతో పాటు నియోజకవర్గం అభివృద్ధి కోసం 3500 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేశానన్నారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా కొనసాగుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడతానని నిత్యం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు. ముందు ముందు మనకు మంచి రోజులు వస్తాయని ఇప్పుడున్న పరిస్థితులు ఎప్పటికీ ఉండవని నాయకులు, కార్యకర్తలు ఆందోళన పడవద్దు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా మండల నాయకులు చింతల రమేష్ ముదిరాజ్, జన్నే యుగేందర్ ఇజ్జిగిరి ఆనందం పువ్వాటి హరికృష్ణ సంగా రాజేందర్ తీగల బాలకృష్ణ ఉప్పుల కిరణ్, కంచర్ల కుమార్ రాయిని శ్రీకాంత్ గొల్లపల్లి రాజు వేణు వంక శ్రీదేవి మోత్కూరు సంతోష్ మూసాపురి రవి రమేష్ బండి మొండయ్య గోపు బిక్షపతి నర్సింగరావు రమేష్ సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 10కి చేరిన జమ్మూ మృతులు

శ్రీనగర్: ఉగ్రవాదులు మరోసారి దారుణానికి పాల్పడ్డారు. జమ్మూ కాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో ఓ యాత్ర బస్సుపై విచక్షణా రహితంగా దాడులు చేశారు. ఈ ఘటనలో 10 మంది యాత్రికు లు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో దాదాపు 30 మంది ప్రయాణికులు గాయలపాలయ్యారు. ఆదివారం సాయంత్రం 6.10 గంటలకు జమ్మూలోని రాయసీ జిల్లాలో ఉన్న శివఖోడి గుహను సందర్శించుకొని తిరిగి వస్తుండగా యాత్రికుల బస్సుపై ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగపడ్డారు. ఉగ్రవాదాలు ఒక్కసారిగా కాల్పులు చేశారు. ఈ కారణంగా డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు అదుపుతప్పి పక్కనే ఉన్న ఓ లోయలో పడిపో యింది. ఈ దాడిలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. అయితే మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పారామిలటరీ, సైన్యం సహాయ చర్యలలో పాల్గొన్నాయి. ఉగ్రదాడుల నేపథ్యంలో రియాసీ జిల్లాతోపాటు పరిసర ప్రాంతాల్లో భద్రతా దళాలు విస్తృతంగా తనిఖీలు చేపడుతు న్నాయి. యాత్రికులపై ఉగ్రవాదుల దాడి ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. అక్కడ పరిస్థితులను పర్యవేక్షించాలని, బాధితులు, వారి కుటుంబాలకు సాయం అందించాలని మోదీ అందించారు. ప్రజలకు భద్రత కల్పించాలని కాంగ్రెస్ నేత మల్లిఖార్జున్ ఖర్గే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జమ్మూకాశ్మీర్ లెఫ్ట్ నెంట్ గవర్నర్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన కలచివేసిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ప్రతిభ చాటిన మంథని షోటొఖాన్ కరాటే విద్యార్తులు




మంథని ప్రతినిధి: రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని 'షోటొఖాన్ కరాటే విద్యార్తులు అత్యంత ప్రతిభ చాటారు. కరీంనగర్ లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని పట్టణానికి చెందిన జపాన్ కరాటే అసోసియేషన్, షోటొఖాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇనిస్ట్రక్టర్ కోనేంద్ర నాగరాజు ఆధ్వర్యంలో 17 మంది విద్యార్థులు పాల్గొని అత్యధిక ప్రతిభ ను కనబరచి మెడల్స్ సాధించి ఓవరాల్ ఛాంపిషన్ షిప్ ని గెలుపొందారు. బ్లాక్ బెల్ట్ కటా విభాగం లో బొడ్డేళ్ల ఇంద్రాణి గోల్డ్ మెడల్, బేర ఆదిత్య తేజ సిల్వర్ మెడల్, వడ్లకొండ శ్రీవిన్య బ్రాంజ్ మెడల్ అల్ కలర్ బెల్ట్ కటా, కుమితే విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు కుంట సాయి ప్రణవి, హాసిని కుమితే గోల్డ్ కటా సిల్వర్ , శ్రావ్య, శాంతి ప్రియా, సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులు రాగుల సహస్ర (కుమితే) సిల్వర్ (కటా) బ్రాంజ్ , అన్ను (కుమితే) (కటా) సిల్వర్ , ఆరావ్ (కటా), రాఘవ (కటా ), బ్రాంజ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు ఐశ్వర్య (కుమితే) (కటా) బ్రాంజ్, భావన (కుమితే) (కటా) బ్రాంజ్, వేదన్ష్, స్మ్రీతిమన్, సాహితి, స్వరమై,పోటీలలో గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులను జే.కె. ఏ సౌత్ జోన్ ఇంఛార్జి రాపోలు సుదర్శన్, షోటొఖాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య , సీనియర్ కరాటే మాస్టర్లు పర్శ బక్కయ్య, శంకర్ గౌడ్ లు అభినందించారు.

# మెట్రో లో మళ్లీ మహిళల రచ్చ

న్యూఢిల్లీ, ఢిల్లీ మెట్రోలో తరచూ ఏదో ఒక వీడియో తెరపైకి వస్తూనే ఉంటుంది. మెట్రోలో అసభ్యంగా ప్రవర్తించడం, అసభ్యకరమైన దుస్తులు ధరించి మహిళలు ప్రయాణించడం, గొడవలు, కొట్లాటలు, దుర్భాషలాడడం, రీల్స్ చేయడం, ముద్దులు పెట్టుకోవడం వంటి ఎన్నో ఘటనలు జరిగిన విషయం తెలిసిందే. అయితే అధికారులు ఇలాంటి ఘటనలపై చర్యలు తీసుకుంటున్నా కూడా ప్రయాణికులు మాత్రం మారడం లేదు.

తాజాగా మరోసారి ఢిల్లీ మెట్రో వార్తల్లో నిలిచింది. ఇద్దరు మహిళల మధ్య జరిగిన గొడవకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో లేడీస్ కోచ్‌లో ఇద్దరు మహిళల మధ్య గొడవ జరుగుతున్నట్లు కనిపించింది. అక్కడ కూర్చున్న చాలా మంది ప్రయాణికులు ఈ సంఘటనను వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తొలుత కాస్త నెమ్మదిగానే మొదలైన గొడవ రానురాను పెరిగిపోయింది. ఒకరిపై ఒకరు గొంతు పెంచుకుని అరుచుకోవడం ప్రారంభించారు. దీంతో అక్కడ ఉన్న చాలా మంది యువతులు పక్కకు జరిగిపోయారు. ఈ తరుణంలో ఒక్కసారిగా ఒకరిపై ఒకరు దాడికి పాల్పడ్డారు. దీంతో మరోక మహిళ జోక్యం చేసుకుని ఇద్దరిని ఆపేందుకు ప్రయత్నించినట్లు వీడియోలో కనిపిస్తుంది. మహిళ ఆపేందుకు ప్రయత్నించినా కూడా ఇద్దరు ఆగకుండా ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఒకరు జుట్టు పట్టుకుని మరొకరు గొంతు పట్టుకుని కొట్టుకున్నారు. దీంతో ఈ వీడియోను తోటి ప్రయాణికులు సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్ అవుతోంది. వీడియో చూసిన కొంతమంది నెటిజన్లు 'ఢిల్లీ మెట్రోలో ఇవన్నీ కామన్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# తెలంగాణ ఇంటర్ బోర్డు ను ముట్టడించిన టిఎన్ఎస్ఎఫ్

హైదరాబాద్: ప్రైవేటు కార్పొరేట్ కళాశాలల చేతిలో కీలుబొమ్మగా తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు మారిందని టిఎన్ఎస్ఎఫ్ నేతలు ఆరోపించారు. ఇంటర్ బోర్డు నిబంధనలు తుంగలో తొక్కి ఐఐటి,ఎన్ఈఈటీ, జేఈఈ అకాడమీల పేరుతో జూనియర్ కళాశాల నడుపుతున్న కళాశాలపై ఫిర్యాదులు అందిన చర్యలు తీసుకోకపోవడానికి కారణం లోపాయికారీ ఒప్పందమా లేక ప్రభుత్వ పెద్దలు ఒత్తిడా అని ప్రశ్నించారు. నో ప్రాఫిట్ నో లాస్ పేరుతో సొసైటీ పై నడిచే జూనియర్ కళాశాలలో వివిధ రకాల కోచింగ్ ల పేరుతో లక్షల రూపాయల ఆర్థిక దోపిడి గురిచేస్తున్న ఇంటర్ బోర్డు అధికారులకు ఎందుకు కనిపించడం లేదని మండిపడ్డారు ఇంటర్ బోర్డు నిబంధన ప్రకారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి 1,760/- రూపాయలు రెండవ సంవత్సరానికి 1,940/- మాత్రమే అని చెప్పే ఇంటర్మీడియట్ బోర్డు అధికారులకు ప్రైవేటు కళాశాలలు 1,50,000/- నుండి దాదాపు 3,60,000/- వరకు ఫీజులు వసూలు చేస్తున్న ఎందుకు కనిపించడం లేదని అన్నారు.

పాఠ్యపుస్తకాలు, బుక్స్ మరియు డ్రెస్ మెటీరియల్ పేరుతో వేలాది రూపాయల దోపిడీ చేస్తున్న ఇంటర్మీడియట్ అధికారులు ఎందుకు తనిఖీలు నిర్వహించడం లేదని అన్నారు×పర్లపల్లి రవీందర్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, టీ టిడిపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డు ముట్టడించారు.

# అల్లుపై ఆర్పీ కొనసాగుతున్న దాడి

హైదరాబాద్: జబర్దస్త్ నటుడు కిర్రాక్ ఆర్పీ, హీరో అల్లు అర్జున్ మధ్య జరుగుతున్న వివాదానికి ఇప్పుడప్పుడే ఫుల్ స్టాప్ పడేలా కనిపించడం లేదు. జనసేన గెలిచాక.. కిర్రాక్ ఆర్పీ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అల్లు అర్జున్ పై మండిపడుతున్నాడు. ఎన్నికల ప్రచారంలో బన్నీ.. వైసీపీ నేత శిల్పారామాచంద్రరెడ్డి కి మద్దతు ప్రకటించిన విషయం తెల్సిందే. అంతేకాకుండా వారి ఇంటికి వెళ్లి ఎన్నికల్లో గెలవాలని ఆకాంక్షించి వచ్చాడు. అతను మంచి వాడు, మంచి స్నేహితుడు కాబట్టే తాను వెళ్లినట్లు బన్నీ చెప్పు కొచ్చాడు. ఈ మాటలపై ఆర్పీ ఫైర్ అయ్యాడు. అంటే కుటుంబం లో ఉన్న మనిషి.. చిన్నతనం నుంచి నువ్వు చూసిన మనిషి పవన్ మంచివాడు కాదా.. ? ఆయన ను నువ్వు చిన్నతనం నుంచి చూస్తున్నావ్.. అలాంటింది ఆయనకు మద్దతుగా కాకుండా వ్యతిరేకంగా ఉన్న పార్టీ నేతను గెలిపించమని అడగడం తనకు నచ్చలేదని చెప్పుకొచ్చాడు. అంతేకాకుండా మెగా అభిమానుల వలనే అల్లు అర్జున్ ఉన్నాడని అన్నాడు. ఇక దీంతో అల్లు ఫ్యాన్స్.. ఆర్పీపై రెచ్చిపోయారు. ఆర్పీ కుటుంబాన్ని తిట్టిపోస్తూ.. హోటల్స్ పై దాడి చేసారు. తాజాగా ఈ దాడిపై కూడా ఆర్పీ మాట్లాడాడు. తాను ఎవ్వరికీ భయపడేది లేదని స్పష్టం చేశాడు. కుటుంబం జోలికి వస్తే తాను అస్సలు ఊరుకొనేది లేదని తెలిపాడు. "నేను మిమ్మల్ని విమర్శిస్తే..నన్ను ఏమైన చేసుకోండి.. ఇంట్లో ఆడవాళ్ల మీద పడొద్దు అని నేను అప్పట్లో వైసీపీ ప్రభుత్వానికి చెప్పాను.. ఇప్పుడు అల్లు అర్జున్ ఆర్మీకి చెప్తున్నా. అదే ప్రభుత్వంలా మీ ఆర్మీ ప్రవర్తిస్తుంది అల్లు అర్జున్ గారు.. అసలు మీకు ఆర్మీ ఉందా.. ? లేదా అన్న విషయం కూడా నాకు తెలియదు. అలానే ఆడోళ్ళ మీద పడిన ప్రభుత్వం పతనమైంది. గుర్తుపెట్టుకోండి అల్లు అర్జున్ గారు.. ఇలాంటిది మీరు ప్రోత్సహిస్తున్నారు. మీరు చేస్తున్నారు కాబట్టే మీకు పతనం మొదలు కాబోతుంది. నేను ఎవరికి భయపడను, మీ పేరు అల్లు అర్జున్ అయితే నా పేరు కిరాక్ ఆర్పీ. ఎవడి గుండె వాడికి ఉంటుంది.. ఎవడి ఫ్యామిలీ వాడికి ఉ ంటుంది. నేను ఇప్పటికీ చెప్తున్నా.. ఆరోజు మీరు చేసింది తప్పు. అది నిజమనుకుంటే నమ్మండి.. లేకపోతే ఒక గాడిద మాట్లాడిందని వదిలేయండి. అంతేగాని ఇంట్లో వాళ్ళను టార్గెట్ చేయాల్సిన అవసరం ఏముంది. మీ ఇళ్లలో ఆడవారు లేరా.. ?నేను ఇప్పటికీ చెప్తున్నా ఆర్మీ అంటే జన సైనికులు.. ఆర్మీ అంటే టీడీపీ నేతలు. ఎలాంటి స్వార్థం లేకుండా నిలబడ్డారు. ఎన్ని గొడవలు.. ఎన్ని పోలీస్ కేసులు.. ఇవన్నీ భరించారు. మీరు సినిమాలు చేసుకోండి.. పాన్ ఇండియా స్టార్ అవ్వు.. దేశానికి పేరు తీసుకురా.. మేము కూడా చూస్తాం.ఒక గొప్ప హీరో మీరు. మరి మీకు ఆర్మీ ఎక్కడ నుంచి వచ్చింది"అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

# నకిలీ విత్తనాలపై చర్యలు తీసుకోవాలి

### నకిలీ వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాలి. ఎంపీజే

ఎమ్మిగనూరు: పట్టణంలో మూమెంట్ ఫర్ పీస్ ఛ జస్టిస్ రాష్ట్ర ఉ పాధ్యక్షుడు లాల్కోట్ ఖదీర్ భాష మాట్లాడుతూ నైరుతి రుతుపవనాల వల్ల కురుస్తున్న వేళ ఖరీఫ్ సాగుకు సిద్ధంగా రైతులు.

రైతుల నట్టేట ముంచి మోసం చేస్తున్న నకిలీ విత్తనాల వ్యాపారులు. నకిలీ విత్తనాల వల్ల పంట నాశనమై, ఆర్థికకంగా కుదేలౌతున్న రైతాంగం.రైతుల ఆత్మహత్యలకు కారణమౌతున్న నకిలీ వ్యాపారస్తులకు కఠినంగా శిక్షించాలి.నకిలీ విత్తనాలు, పురుగు మందులతో నష్టపోయిన రైతులకు పూర్తి పంట నష్ట పరిహారం ఇవ్వాలి.నకిలీ విత్తనాల వ్యాపారంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి..దేశంలో, రాష్ట్రంలో నకిలీ విత్తనాల వ్యాపారస్తులు రైతుల అమాయకత్వన్ని ఆసరాగా చేసుకుని మోసం చేయడం ఎక్కువగా తయారైంది. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి చేతికి పంట రాకపోగా, పెట్టిన పెట్టుబడులు రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి.ప్రస్తుతం నైరుతి రుతుపవనాల రాకతో ఖరీఫ్ లో రైతులు పంటలు వెయ్యడానికి సిద్ధమైతున్న తరుణంలో మార్కెట్ లో నకిలీ విత్తనాలు రావడం ఎక్కువయ్యాయి. కొన్నింటిని అధికారులు పట్టుకుంటున్న, కొంతమంది వ్యాపారస్తులు రైతుల అమాయకత్వన్ని ఆసరాగా చేసుకుని నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్ముతున్నారు. దీంతో పంట చేతికి రాకపోవడంతో ఆర్థికంగా దివాళా తీసి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయ అధికారులు ముందు జాగ్రత్తగా నకిలీ విత్తనాల వ్యాపారస్తులపై భరతం పట్టాలని యంపిజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ డిమాండ్ చేశారు. అలాగే నకిలీ విత్తనాల వల్ల ఆర్థికంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే జవాబుదారిగా ఉండి వారికి పూర్తి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని, ఇలాంటి వ్యాపారస్తుల షాపుల పర్మిషన్ రద్దు చేసి వారిని కఠినంగా శిక్షించాలని యంపిజే కోరుతుంది.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అబ్దుల్ కలాం, అబ్దుల్లాఅజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్లు తొలగింపు నిజమే

హైదరాబాద్: తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు ఇస్తుందని అంతా భావించారు. కొత్త రేషన్ కార్డుల జారీపై ఇదివరకే రాష్ట్ర మంత్రులు పలు సందర్భాలలో ప్రస్తావించారు. అర్హులైన లబ్ధిదారులు పథకాల కోసం ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు చేసుకోవడం తెలిసిందే. ఈ సమయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి షాకింగ్ న్యూస్ చెప్పారు. వెరిఫై చేసి లబ్ధిదారులల్లో కొందరి పింఛన్లు తొలగిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి వ్యాఖ్యలతో ఆసరా పెన్షన్ తొలగిస్తారని పెన్షన్ లబ్ధిదారులు, ఇతర పథకాల లబ్ధిదారుల్లో సైతం ఆందోళన మొదలైంది. ఆసరా పెన్షన్లపై మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. అర్హులైన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందుతాయని, ఇప్పటివరకూ కొనసాగుతున్న ఆసరా పెన్షన్లపై పరిశీలన చేస్తామన్నారు పొంగులేటి. ఎవరైనా పైరవీ చేసి ఆసరా పింఛన్ పొందుతున్నట్లు గుర్తిస్తే వారి పెన్షన్ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కొందరు పైరవీ చేసి పెన్షన్లు తెచ్చుకున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాంటి వారి పెన్షన్ల తొలగింపు కేవలం ఖమ్మం జిల్లాకు మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుందని మంత్రి చెప్పారు. పెన్షన్ల జారీలో పైరవీలు ఎలా సాధ్యం అవుతుంది, అనర్హులకు ఆసరా పింఛన్ ఎలా ఇస్తామని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తరువాత మంత్రి పొంగులేటి ఆసరా పెన్షన్లపై చేసిన వ్యాఖ్యలపై చర్చ జరుగుతోంది. పెన్షన్లలో కోతలు తప్పవు అని పొంగులేటి వ్యాఖ్యలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. మరోవైపు తమ పెన్షన్లు ఎక్కడ తొలగిస్తారేమోనని అవ్వా తాతల్లో ఆందోళన మొదలైంది. అయితే అనర్హుల పింఛన్లు మాత్రమే రద్దు అవుతాయని, వారికి సంక్షేమ పథకాలు సైతం నిలిచిపోతాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యల్ని బట్టి అర్థమవుతోంది. మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన వారికి మొదటి విడతలో ఇళ్ల నిర్మాణం మొదలవుతుందని శుభవార్త చెప్పారు. రెండో విడతలో ఇళ్ల పట్టాలతో కూడిన నిర్మాణం పూర్తిచేసి అందిస్తామని పొంగులేటి తెలిపారు. తమ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తుందని స్పష్టం చేశారు.

# ఓబీసీ,బడుగు బలహీన వర్గాలకు కేంద్ర మంత్రివర్గంలో సముచిత స్థానం

### బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆద్వర్యం లో స్వీట్ల పంపిణి

'హైదరాబాద్; కేంద్ర మంత్రివర్గంలో 27ఓబీసీ,బడుగు బలహీన వర్గాలకు 47ఎస్సీ,బీసీ, ఎస్టీలకు స్థానం కల్పించడం పట్ల బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు సోమవారం ప్రదానికి శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేస్తూ బిజెపి రాష్ట్ర కార్యాలయం ఆవరణలో బాణా సంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ బిసిలు అణగారిన వర్గాల పట్ల ప్రదానమంత్రి నరేంద్ర మోడికి ఉన్న చిత్త శుద్ధికి మంత్రి వర్గం లో సముచిత స్థానం కల్పించడం నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చారాష్ట్ర ప్రదాన కార్యదర్శి నందనందివాకర్ ,ఉపాధ్యక్షులు సురేందర్ యాదవ్,ప్యారసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కోలుకోనేది ఎలా...?

ఖమ్మం: ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి భారీనా నష్టం కలిగింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉమ్మడి జిల్లాలో పదికి పది స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో ఉన్నాయి.. అయితే ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లో ఖమ్మం సిట్టింగ్ సీటును కోల్పోయింది. రికార్డు మెజార్టీ తో కాంగ్రెస్ విజయం సాధించగా.. బీఆర్ఎస్ కోటకు బీటలు పడడంతో.. ఆ పార్టీ ఓటు బ్యాంక్ చెల్లా చెదురై కాంగ్రెస్, బీజేపీ క్రాస్ అయ్యాయి. జిల్లాలో పార్ట్ పరిస్థితి చూసి బీఆర్ఎస్ కేడర్ నైరాశ్యంలో మునిగిపోయారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మరోసారి కాంగ్రెస్ కంచుకోట అని నిరూపించింది. లోక్ సభ ఎన్నికల్లో రికార్డు మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి ఘన విజయం సాధించారు.

అయితే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దారుణంగా దెబ్బతింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ తారుమారు అయ్యింది. కేవలం ఆరు నెలల్లోనే ఆ పార్టీ గ్రాఫ్ పడిపోయింది. ఖమ్మం నియోజక వర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 86,635 ఓట్లు రాగా ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లో 38,889 ఓట్లు మాత్రమే వచ్చాయి. సగానికి పైగా ఓటు బ్యాంక్ పడిపోయింది. ఇక్కడ బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ భారీగా బీజేపీకి క్రాస్ అయ్యింది. పాలేరు నియోజక వర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో 71710ఓట్లు, ఎంపీ ఎన్నికల్లో 58,388 ఓట్లు వచ్చాయి. ఇక మధిర అసెంబ్లీ పరిధిలో 73,518, ఎంపీ ఎన్నికల్లో 50617 ఓట్లు వచ్చాయి. వైరా, సత్తుపల్లి, అశ్వరావుపేట, కొత్తగూడెం ఇలా ఏడు నియోజక వర్గాల్లోనూ బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ పడిపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత బీఆర్ఎస్ మరింత చతికిల పడింది. బీఆర్ఎస్ నేతలు బలం చాటుకునేందుకు ప్రయత్నం చేసినా.. ఫలితం లభించలేదు. కాంగ్రెస్‌కి భారీ మెజార్టీ రావడానికి ప్రధాన కారణం లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ పడిపోవడంతో పాటు బీఆర్ఎస్ ఓటు బ్యాంకును బీజేపీ క్రాస్ చేసింది. ఇక లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి 2,99,082 ఓట్లు రాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో 4,67,639 ఓట్లు వచ్చాయి. దీంతో బీఆర్ఎస్ 1,68,557 ఓట్లు కోల్పోయింది. ఇందులో లక్షకు పైగా ఓట్లు బీజేపీకి క్రాస్ అయ్యాయి. ఇదిలా ఉంటే ఖమ్మం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవలం భద్రాచలంలో మాత్రమే గెలిచింది. మిగతా 9 స్థానాల్లో కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థులు విజయం సాధించారు. అయితే భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కూడా ఆ తర్వాత కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో ఇప్పుడు ఖమ్మంలో మొత్తం 10 స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోనే ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం నుంచి తేరుకోక ముందే లోక్ సభ ఎన్నికల్లో గట్టి దెబ్బ తగిలింది. దీంతో జిల్లాలో బీఆర్ఎస్ పరిస్థితి ఏంటనే చర్చ నడుస్తోంది. ఇక కేడర్ పూర్తి నైరాశ్యంలో మునిగి పోయింది.

# కొంపల్లి మునిసిపల్ పరిధిలో అక్రమ కట్టడాల కూల్చివేత

మేడ్చల్: కొంపల్లి మునిసిపల్ పరిధిలోని తుమార్ చెరువు మరియు దూలపల్లి- కొంపల్లి లో వెలిసిన ఆక్రమణాలను రెవెన్యూ అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. కొంపల్లి- దూలపల్లి మధ్య ఉన్న తుమార్ చెరువు పై వెలిసిన అక్రమ కట్టడాలను మరియు ఫర్మ్యాన్ రోడ్డు ఇరువైపులా ఉన్న ఎఫ్టీఎల్ ల్యాండ్ ఖబ్జా చేసిన నిర్మాణాలను కలెక్టర్ ఆదేశాలతో తొలగించారు. గత ప్రభుత్వ హయాంలో చెరువు ఆక్రమణల వలన గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ వ పాడైపోయినది....అప్పట్లో తాను ప్రభుత్వం ఉన్నప్పటికీ ఇప్పుడు మాజీ మంత్రి అయిన మల్లారెడ్డి కి వ్యతిరేకంగా పోరాటి నాల మీద కట్టకుండా అరికట్టి కాపాడుకున్నామని,,, ప్రస్తుతం తుమార్ చెరువు పరిసరాలలో మట్టి తో నింపి చుట్టూ రేకులు షేడ్ వేస్తున్నారని దాని వలన రాబోయే వర్షాకాలంలో దూలపల్లి- కొంపల్లి రహదారులు మునిగి పోతాయని నిన్న గ్రామస్థులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయగానే వారు వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నారని,,,అలాగే మల్లారెడ్డి యూనివర్సిటీ నుండి వ్యర్థ పదార్థాలు రీ ప్లాంటేషన్ చేయాలని డిమాండ్ చేశారు... లేదంటే ఆందోళనచేస్తామని హెచ్చరించారు మైనంపల్లి హనుమంత్ రావు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంత్ రావ్,,, నర్సిరెడ్డి భూపతి రెడ్డి,, కొలను హనుమంత్ రెడ్డి,, తదితరులు పాల్గొన్నారు...

# వైద్య, ఆరోగ్య శాఖలో కొలువులు..

వైద్యవిద్య, వైద్యవిధానపరిషత్, ప్రజారోగ్యశాఖలో 5348 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని రెండున్నర నెలల క్రితమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించగా, ఈ ఉద్యోగాలకు ఆర్థిక శాఖ అనుమతి కూడా లభించింది. అయితే, కోడ్ కారణంగా ఇది నిలిచిపోయింది. వైద్య, ఆరోగ్యసేవల రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్బీ) ద్వారా పోస్టులు భర్తీ కానున్నాయి. కొత్త వైద్యకళాశాలలు రావడంతో పాటు వైద్య, ఆరోగ్య సేవలు జాప్యం లేకుండా పూర్తిస్థాయిలో అందించాలని జాతీయ వైద్యమండలి (ఎన్ఎంసీ) నిబంధనలు కఠినతరం చేయడంతో ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ ఉద్యోగాల భర్తీని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మొత్తం ఉద్యోగాల్లో 3235 పోస్టులు వైద్యవిద్య డైరెక్టరేట్ పరిధిలో ఉండగా, మిగిలిన 2,113 ఉద్యోగాలు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, వైద్య విధాన పరిషత్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, ఔషధ నియంత్రణ మండలి (డీసీఏ), ఆయుష్, ఎంఎన్‌జే కేన్సర్ ఆసుపత్రి పరిధిలో ఉన్నాయి. వీటిలో 1610 వైద్యుల పోస్టులు, 596 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, 1014 సివిల్ అసిస్టెంట్ సర్జెన్లు, 764 ల్యాబ్ టెక్నీషియన్, 191 ఫార్మసిస్టులు, 85 ఏఎన్ఎంల పోస్టులున్నాయి. పంద్రాగస్టులోగా ఒకేసారి రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసే దిశగా రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. తెలంగాణలో సుమారు 30 లక్షల మందికి పైగా రుణమాఫీ చేయాల్సి ఉండగా, సగటున దీనికి రూ. 35 వేల కోట్లు అవసరం అవుతాయని ప్రభుత్వం ఇప్పటికే ఒక అంచనాకు వచ్చింది. రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పిటికే తమ ఆలోచనను ఆర్బీఐ, కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకురావటమే గాక రుణమాఫీ కార్పొరేషన్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తోంది. ముందుగా బ్యాంకులను ఒప్పించి, వారి రుణాలను ప్రభుత్వ ఖాతాకు బదలాయించి, బ్యాంకుల నుంచి రుణమాఫీకి సరిపడా మొత్తాన్ని తీసుకుని, ఆ బాకీని వడ్డీతో సహా నెలవారీ కిస్తీలుగా కట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, వాణిజ్య పన్నుల శాఖల ద్వారా వచ్చే ఆదాయాపు లెక్కలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. అదే విధంగా, తెలంగాణలోని మొత్తం వ్యవసాయ భూమిలో దాదాపు 45 శాతం మేర సాగులోనే లేదని, అయినా రైతుబంధు సాయాన్ని గత ప్రభుత్వం విడుదల చేసిందని ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. ఈ వృధాను అరికట్టటం, వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు అందించాల్సిన పంట సాయం, సబ్సిడీ విత్తనాలు, పనిముట్లు, సాగునీటి సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్ల మీద కూడా ప్రభుత్వం దృష్టి సారించనుంది. రైతులు పండించే పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి, రేషన్ దుకాణాల ద్వారా వాటిని తక్కువ ధరకే అందించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. కేసీఆర్ హయాంలో బియ్యంతో బాటు ఒకటి రెండు సరకులకే పరిమితం కాగా, గత కాంగ్రెస్ ప్రభుత్వాల మాదిరిగి వీలున్నన్ని ఎక్కువ నిత్యావసరాలను సరఫరా చేయాలని, తద్వారా సామాన్యులపై నిత్యావసరాల భారాన్ని తగ్గించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీనిపై పౌరసరఫరా శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. త ప్రభుత్వ హయాంలో అమల్లోకి వచ్చిన ధరణిని రద్దుచేసి, భూరికార్డులను పారదర్శకంగా అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం 'భూమాత' అనే వ్యవస్థను తీసుకురానుంది. దీనిపై పార్లమెంటు ఎన్నికలు ముగిసిన రెండవ రోజే ముఖ్యమంత్రి సచివాలయంలో రెవెన్యూ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిం చారు. రాష్ట్రంలోని సుమారు 436 కిలోమీటర్ల మేర ఉన్న రాష్ట్ర రహదారులను చక్కదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్(సీఆర్ఐఎఫ్) కింద కేంద్రం గత ఆర్థిక సంవత్సరం లో రాష్ట్రానికి కేటాయించిన రూ. 850 కోట్ల నిధులు బదిలీ అయినా.. అసెంబ్లీ ఎన్నికల హడావుడి, ఆ తర్వాత లోక్‌సభ కోడ్ కారణంగా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. అయితే, అధికారులు సిద్ధం చేసిన ప్రతిపాదనలను పరిశీలించిన ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. దీంతో ప్రతి జిల్లాకూ సగటున రూ. 20 కోట్ల నుంచి రూ. 25 కోట్ల వరకు నిధులు దక్కనున్నాయి. జూన్ చివరికి టెండర్లు ఖరారుచేసి గుత్తేదారులతోఒప్పందంచేసుకునిపనులుప్రారంభించాలనిప్రభుత్వం యోచిస్తోంది.

# గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలి

## జుక్కల్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా

కామారెడ్డి: గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్( సిఐటియు) జుక్కల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్న నిర్వహించి, ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించారు.. అనంతరం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ మాట్లాడు తూ జుక్కల్ మండలం లో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత 8 నెలలు గా చాలా గ్రామ పంచాయతీ కార్మికుల కు జీతాలు ఇవ్వడం లేదని ఇప్పటికే చాలిచాలని వేతనాలు తో ఇబ్బందులు పడుతున్నారు అయిన ఈ జీతాలు నెలల తరబడి ఇవ్వడం లేదని కావున పెండింగ్లో ఉన్న వేతనాలు ఏడు నుండి ఎనిమిది నెలల వరకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.. 51 జీవో సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికుల కు ఇన్సూరెన్స్ చేయాలని, పాత కేటగిరీల విధానాన్ని కొనసాగించాలని కారోబార్ బిల్ కలెక్టర్ల ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ ఉద్యోగులకు వేతనాల అమలు చేయాలని ఐదు లక్షల ఇన్సూరెన్స్ అమలుకు సంబంధించిన విధి విధివిధానాలు ఖరారు చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జుక్కల్ మండల అధ్యక్షులు గోవింద్,కార్మికులు ఈరయ్య ,గంగారాం, సాయిలు, మారుతీ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కాన్వాయ్ పై దాడి

ఇంఫాల్ :మణిపూర్ సీఎం బిరేన్ సింగ్ కాన్వాయ్‌పై మెరుపు దాడి జరిగింది. ఈ దాడిలో ఓ భద్రతా సిబ్బంది గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ దాడిలో ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటన కాంగ్‌పోక్పి జిల్లాలో జరిగినట్లు అధికారులు తెలిపారు. మణిపూర్ సీఎం భద్రతా కాన్వాయ్ వాహనాలపై పలు మార్లు తుపాకీతో కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. ఈ దాడిలో భద్రతా సిబ్బందికి బుల్లెట్ గాయాలు అయినట్లు తెలిపారు. సీఎం ముందస్తు కాన్వాయ్ సమస్యాత్మక ప్రాంతమైన జిరిబామ్‌కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఈ దాడిలో ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. జిరిబామ్ ప్రాంతంలో రెండు పోలీస్ ఔట్ పోస్టులు, ఒక ఫారెస్ట్ బీట్ అధికారి కార్యాలయం దాదాపు 70 ఇళ్లను శనివారం దుండగులు తగలబెట్టారు. ఈ నేపథ్యంలోనే సోమవారం ఢిల్లీ నుంచి ఇంఫాల్‌కు బయలు దేరిన సీఎం బిరేన్ సింగ్, జిరిబామ్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించేందుకు ప్రణాళిక వేసుకున్నారు. జిరిబామ్‌కు బయలు దేరిన సీఎం కాన్వాయ్‌పై కూడా దాడి జరిగింది

# మెదక్ పై కాంగ్రెస్ ఆశలు

మెదక్: మొన్నటి వరకు ఆ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అంతంత మాత్రమే.. కానీ ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఆపార్టీ గ్రాఫ్ కొంత మెరుగుపడిందని చెప్పుకుంటున్నారు స్థానిక నేతలు. పూర్వ వైభవం కోసం ఆ పార్టీ నేతలు బాగానే కష్టపడుతున్నట్లు తెలుస్తోంది. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంజుకుంటోంది. 2019 లోక్సభ ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎన్నికల్లో లక్షా 52 వేల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి పెరిగాయి. మెదక్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు 2.8 శాతం ఓట్ల తేడాతో బీజేపీ నుంచి గట్టి పోటీ ఇచ్చారు. కౌంటింగ్ మొదటి రౌండ్ నుంచి పోటీ పడుతూ నువ్వా నేనా అన్న ఉత్కంఠ కొనసాగింది. లెక్కింపు పూర్తయ్యే సరికి రఘునందన్ రావ్ కేవలం 39,139 ఓట్ల స్వల్ప మెజారిటీతోనే బయటపడ్డారు. కిందటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్?కు లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో 4,20,881 ఓట్లు రాగా ఈ లోక్ సభ ఎన్నికల్లోనూ 4,27,899 ఓట్లు వచ్చాయి. మరో వైపు మూడు లోక్ సభ ఎన్నికల్లో మాదిరిగానే ఈ సారి ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ను మార్చింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు బీఎస్పీ నుంచి కాంగ్రెస్?లో చేరిన నీలం మధుకు టికెట్ కేటాయించింది. లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన కాంగ్రెస్ తనదైన ప్రభావాన్ని చూపింది. కాంగ్రెస్ ప్రత్యర్థి పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్?లు ఓసీ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులను బరిలోదించింది. దీనిని దృష్టిలో ఉంచుకుని బీసీ సామాజిక వర్గానికి చెందని అభ్యర్థి నీలం మధును ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ బరిలోదించింది. ఇది కూడా కాంగ్రెస్ పార్టీకి ఓ రకంగా ప్లేస్ అయ్యిందని చెప్పుకుంటున్నారు నేతలు. లోక్సభ నియోజకవర్గ పరిధిలోని ఓటర్లలో 50 శాతానికి పైగా బీసీలే ఉండటం, కాంగ్రెస్ అభ్యర్థి ముదిరాజ్ సామాజికవర్గనికి చెందిన వ్యక్తి కావడం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఈ సారి లోక్ సభ ఎన్నికల్లో ఖచ్చితంగా విజయం సాధిస్తామన్న ధీమా పార్టీ క్యాడెర్లో కనిపించింది. దీంతో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించింది కాంగ్రెస్ పార్టీ. మెదక్ లోక్ సభ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడానికి పలు అంశాలు దోహదపడ్డాయి. ఆరు గ్యారెంటీల అమలు దిశగా చర్యలు చేపట్టడం, ఆగష్టు 15లోపు రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు, రైతులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపారంటున్నారు పార్టీ నేతలు. అంతేకాకుండా పలు చోట్ల బీఆర్ఎస్ పార్టీ ఓట్లు క్రాస్ అయి కాంగ్రెస్?కు పడ్డాయంటున్నారు. ముఖ్యంగా రూరల్ ఏరియాల్లో కాంగ్రెస్ పార్టీకి సైలెంట్ ఓటింగ్ బాగా ఉందని.. ఇదే ఉత్సాహాన్ని కొనసాగించి, మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని భావిస్తోంది. దీని కోసం ఇప్పటి నుంచే క్యాడర్లో బలం నింపుతూ ముందుకు సాగుతున్నట్లు చెబుతున్నారు సీనియర్ లీడర్లు. ఈసారి కచ్చితంగా మెదక్ తమ ఖాతాలో వేసుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# వానాకాలంపై గ్రేటర్ దృష్టి

హైదరాబాద్: చినుకు పడితే చిత్తడే. వాన పడితే వణుకే. ఇదీ హైదరాబాద్ వాసుల దుస్థితి. వర్షాకాలం వచ్చిందంటే నగర వాసుల కష్టాలు అన్నీ ఇన్ని కావు. ఆఫీస్ నుంచి ఇంటికెళ్లాలంటే నరకమే. ట్రాఫిక్‌లో గంటల తరబడి చిక్కుకోవాల్సిన పరిస్థితి. ఈ సమస్యకు చెక్‌పెట్టేందుకు ప్రభుత్వం సంకల్పించింది. వానకాలం వర్రీకి చెక్‌పెట్టేలా ప్రణాళికను రూపొందించింది. ఈసారి వానకాలం కష్టాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది జీహెచ్ఎంసీ. ప్రత్యేకంగా 542 మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేసింది. అందులో మొబైల్ 157, స్టాటిక్ 242 బృందాలు, సీఆర్ఎంపీ రోడ్లపై 29, డిఆర్ఎఫ్ 30 బృందాలు, పోలీస్ శాఖ 13 బృందాలు, విద్యుత్ శాఖ 41, వాటర్ వర్క్స్ 22 బృందాలను ఏర్పాటు చేసింది. సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ఏర్పాట్లు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోనున్నారు. నగర వ్యాప్యంగా 125 వరద బాధిత ప్రాంతాలున్నాయి. వాటిని దశలవారీగా తగ్గిస్తూ శాశ్వత పరిష్కారం చూపారు అధికారులు. నాలాల్లో ప్రజలు చెత్త, వ్యర్థాలు వేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వర్షాల సమయంలో నీరు నిలిచే ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు. నీళ్లు నిలిచే పాయింట్ల దగ్గర పెద్ద సంపులను ఏర్పాటు చేసి వరద సమస్యకు చెక్ పెట్టారు. విపత్తు సమయాల్లో అత్యవసర సహాయం కోసం ప్రత్యేకంగా నంబర్లు ఏర్పాటు చేసింది.

# డేటింగ్ యాప్ తో కొత్త మోసాలు

హైదరాబాద్: ఇప్పటివరకు అమ్మాయిలను ఎరగా వేసి సైబర్ మోసలకు పాల్పడిన ఎన్నో ఘటనలు మనం చూశాం. అయితే తాజాగా హైదరాబాద్ లో వాటికి మించిన మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. డేటింగ్ యాప్ ముసుగులో కొందరు అమ్మాయిలు కొత్తరకం మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవలే కాలంలో చాలా మంది అబ్బాయిలు? అమ్మాయిల మోజులో పడిపోయి డేటింగ్ యాప్ లను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అదే అదునుగా చేసుకొని కొంత మంది పబ్ యజమానులు అమ్మాయిలతో కుమ్మక్కై భారీ మోసాలకు తెర లేపుతున్నారు. ఈ క్రమంలోనే డేటింగ్ పేరుతో పరిచయం అయిన ఓ అమ్మాయి? ఓ పబ్ ఓనర్ చేసిన దోపిడీ బట్టబయలు అయింది. శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన ఓ యువకుడికి టెండర్ అనే డేటింగ్ యాప్ లో ఇటీవలే కాలంలో రితిక అనే అమ్మాయితో పరిచయం ఏర్పడింది. పరిచయం ఏర్పడిన మరుసటి రోజే సదరు యువతి కలుసుకుందాం అని చెప్పింది. దీంతో ఇద్దరూ హైటెక్ సిటీ మెట్రో స్టేషన్ వద్ద కలుసుకున్నారు. కాసేపు మెట్రో స్టేషన్ లోనే మాట్లాడుకున్నాక ఆ యువతి గ్యాలేరియా మాల్ లో ఉన్న మోష్ పబ్ కు వెళ్దామని కోరడంతో ఇద్దరూ పబ్ కు వెళ్లారు. అక్కడ ఆ యువకుడికి తియ్యని మాటలు చెప్పిన రితికా అతని చేత ఖరీదైన మద్యాన్ని ఆర్డర్ చేయించింది. ఇద్దరూ కలిసి మద్యం సేవించిన తరువాత యాజమాన్యం బిల్ వేయగా.... సాధారణం కంటే మూడింతలు అధికంగా బిల్ వేశారు. ఇదేంటని ప్రశ్నించినా.... సదరు యువకుడి నుంచి బలవంతంగా పెద్ద మొత్తంలో డబ్బులు కట్టించుకున్నారు. ఇదంతా జరుగుతున్న యువతి రీతికా మాత్రం తనకు? పబ్ కు ఎలాంటి సంబంధం లేనట్టుగా నటించింది. తనకు ఇలా జరగడంపై అనుమానం వ్యక్తం చేసిన యువకుడు ఆ పబ్ గురించి ఆన్ లైన్ లో రీసెర్చ్ చేశాడు. అయితే తనలాగే అనకే మంది ఇలాగే ట్రాప్ లో పడి మోసపోయారాని గ్రహించాడు. చేసేదేం లేక తనకు జరిగిన మోసాన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసుకున్నాడు. తనలా ఎవరూ మోసపోవద్దని సూచించాడు. ప్రస్తుతం ఆ పబ్ బిల్స్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి

# ఫిర్.. ఆప్ కి బార్ కొంప ముంచింది

న్యూఢిల్లీ: ఎన్నికల ప్రచారంలో నినాదాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. అవి పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ ప్రచారంలో పాల్గొనేలా చేయడమే కాదు, జనబాహుళ్యంలోనూ ప్రభావం చూపుతుంటాయి. ఐదేళ్ల పాలన అనంతరం 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలో నరేంద్ర మోదీని మరోసారి ప్రధానిని చేయాలంటూ భారతీయ జనతా పార్టీ ప్రచారం చేసింది. ఈ క్రమంలో "ఫిర్ ఏక్ బార్.. మోదీ సర్కార్ (మరోసారి మోదీ ప్రభుత్వం)" అన్న నినాదాన్ని ఇచ్చింది. ఇది జనంలో విస్తృతంగా వెళ్లింది. మొత్తంగా 2014తో పోల్చితే 2019లో బీజేపీకి సొంతంగానే మరిన్ని ఎక్కువ సీట్లు వచ్చాయి. బీజేపీ చరిత్రలోనే తొలిసారిగా 300 మార్కు దాటి, 303కు చేరుకుంది. ఇంతవరకు బాగానే ఉంది. కానీ మరో ఐదేళ్లు పదవీకాలం పూర్తిచేసుకున్న మోదీ సర్కారు 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన నినాదం ఏమాత్రం ప్రభావం చూపలేదు. గతం కంటే సంఖ్య పెరగడం మాట దేవుడెరుగు.. కనీసం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సంఖ్యాబలాన్ని కూడా సొంతంగా సాధించలేక చతికిలపడింది. ఇంకా చెప్పాలంటే ఆ నినాదమే బెడిసి కొట్టిందని కొందరు విశ్లేషిస్తున్నారు. "అబ్ కీ బార్.. చార్ సౌ పార్ (ఈసారి 400 దాటాలి)" అన్న నినాదం నిజానికి కొన్ని రాష్ట్రాల్లో మంచి ఫలితాలను ఇచ్చినప్పటికీ.. గత ఎన్నికల్లో భారీ సంఖ్యలో సీట్లను కట్టబెట్టిన పెద్ద రాష్ట్రాల్లో మాత్రం చేదు అనుభవాన్ని మిగిల్చింది. మొత్తమ్మీద 400 సీట్లు దాటి గెలవాలని ప్రయత్నిస్తే.. సొంతంగా కాదు కదా.. కూటమిగా కూడా సాధించలేక.. సొంతంగా 240, కూటమిగా 293 సీట్లతో సరిపెట్టుకోవాల్సిన ఫలితం ఎదురైంది. దేశంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రజానాడి గురించి ఎప్పటికప్పుడు విశ్లేషణలు అందజేసే ప్రముఖ సెఫాలజిస్టు, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ వైఫల్యం గురించి కూడా విశ్లేషించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల విషయంలో ఆయన విశ్లేషణ నూటికి నూరుపాళ్లు నిజమైనప్పటికీ.. కేంద్రంలో బీజేపీ సాధించిన విషయంలో ఆయన అంచనాలు కొంతమేర తప్పాయి. అందుకు కారణాలను విశ్లేషిస్తూ.. ఆయన మీడియా ఛానళ్లకు ఇంటర్వ్యూలు ఇచ్చారు. బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్న 400 సీట్లు రాకపోయినా.. సొంతంగా 300 సీట్లు సాధిస్తుందని ప్రశాంత్ కిశోర్ ఎన్నికలకు ముందు అంచనాలు వెల్లడించారు. కానీ ఇంత పేలవమైన ప్రదర్శన తర్వాత ఫలితాల సరళిని విశ్లేషించుకుని.. అందుకు దారితీసిన కారణాలను వెల్లడించారు. "అబ్ కీ బార్.. చార్ సౌ పార్" అన్న నినాదాన్ని ప్రజలు మోదీ సర్కారు అహంకారానికి నిదర్శనంగా భావించారని పీకే చెబుతున్నారు. ఎవరైనా గెలుపొందడమే లక్ష్యంగా పెట్టుకుంటారు..కానీ సీట్ల సంఖ్యను కూడా లక్ష్యంగా పెట్టుకోవడం.. ప్రధాని మోదీ సైతం మూడోసారి అధికారంలోకి వస్తే మరిన్ని సంచలన, కఠిన నిర్ణయాలు ఉంటాయని ప్రచారంలో చెప్పడం కూడా జనంలో సరికొత్త సందేహాలకు తావిచ్చింది. గతంలో కొందరు బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యల్లో రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేస్తామని చెప్పినవి ఈ సందర్భంగా తెరపైకి వచ్చాయి. ఈసారి 400 సీట్లు మించి గెలవాలని కోరుకుంటున్నారంటే.. రాజ్యాంగాన్ని మార్చేయడం కోసమే అన్న అనుమానాలు తలెత్తాయి. ప్రతిపక్షాలు సైతం ఇదే విషయాన్ని ప్రధాన ప్రచారాస్త్రంగా మలచుకున్నారు. బీజేపీ ఈసారి అధికారం లోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటోందని, అందుకే 400కు పైగా సీట్లు కోరుకుంటోందని విమర్శించాయి.

ఇంకో అడుగు ముందుకేసి, ఎక్కడో ఎవరో అనామక బీజేపీ అనుబంధ సంఘాల నేత రిజర్వేషన్లపై చేసిన వ్యాఖ్యలకు ప్రాచుర్యం కల్పించాయి. మూడోసారి అధికారంలోకి వస్తే బీజేపీ రిజర్వేషన్లను తొలగిస్తుంది అంటూ విస్తృత దుష్ప్రచారానికి పాల్పడ్డాయి. పార్టీలో, ప్రభుత్వంలో నెంబర్-2 స్థానంలో ఉన్న అమిత్ షా.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఓ సభలో "తాము అధికారంలోకి వస్తే మతం ఆధారంగా ఇస్తున్న ముస్లిం రిజర్వేషన్లను తొలగిస్తాం" అంటూ చేసిన ప్రసంగాన్ని ఎడిట్ చేసి.. "తాము అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు తొలగిస్తాం" అన్నట్టుగా మార్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా ఖాతాల నుంచే ఈ వీడియోలను పోస్ట్ చేశారు. నిజానికి ఆయన చేసిన ప్రసంగంలో తొలగిస్తామన్నది మతం ఆధారంగా ఇస్తున్న ముస్లిం రిజర్వేషన్లను మాత్రమే. ఆ తర్వాతి వాక్యంలో నిజానికి ఈ రిజర్వేషన్ ఫలాలు దక్కాల్సింది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు అని చెప్పారు. అంటే ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా ఈ మూడు వర్గాలకు నష్టం కలుగుతుందని చెప్పడమే ఆయన ఉద్దేశం. కానీ దాని అర్థమే మార్చేలా వీడియోను ఎడిట్ చేసేసరికి..ఏ వర్గాలను ఆకట్టుకోవాలని అనుకున్నారో.. ఆ వర్గాలే బీజేపీని అనుమానిం చాయి.

# కోహ్లీకి ప్రపోజ్ చేసిన క్రికెటర్.. ప్రేయసితో ఘనంగా పెళ్లి

ఇంగ్లండ్ మహిళా క్రికెటర్ డానియెల్ వ్యాట్ పెళ్లి బంధంలో అడుగుపెట్టింది. తన చిరకాల ప్రేయసి జార్జీ హాడ్జ్‌ను వివాహమాడింది. ఓల్డ్ టౌన్ హాల్ వీరి పెళ్లి వేడుకకు వేదికైంది.
కాగా జార్జీ వ్యాట్ దగ్గర స్పోర్ట్స్ ఏజెంట్‌గా పనిచేసింది. ఈ క్రమంలో వీరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసింది. చాలా కాలం పాటు డేటింగ్ చేసిన ఈ జంట.. సౌతాఫ్రికాలో ఎంగేజ్‌మెంట్ చేసుకుంది.
గతేడాది మార్చిలో ఈ విషయాన్ని బహిర్గతం చేసింది డానియెల్ వ్యాట్. తాను జార్జీకి ప్రపోజ్ చేయగా అందుకు తను సానుకూలంగా స్పందించిందంటూ హర్షం వ్యక్తం చేసింది. "తను ఎల్లప్పుడూ నాకే సొంతం" అంటూ ప్రియురాలిని ముద్దాడిన ఫొటోను షేర్ చేసింది.
ఈ క్రమంలో పెళ్లికి సిద్ధమైన వ్యాట్- జార్జీ చెల్సియా ఓల్డ్ టౌన్ హాల్లో ఉంగరాలు మార్చుకుని తమ బంధాన్ని అధికారికం చేసుకున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను ఇరువురూ సోషల్ మీడియాలో షేర్ చేశారు.
కాగా ఇంగ్లండ్‌కు చెందిన ఆల్‌రౌండర్ డానియెల్ వ్యాట్ 2014లో



టీమిండియా స్టార్ విరాట్ కోహ్లికి ప్రపోజ్ చేసి వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. వ్యాట్ క్రికెటర్‌గా బిజీగా ఉ ండగా.. జార్జీ వుమెన్ ఫుట్‌బాల్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇక ఇంగ్లండ్ తరఫున డానియెల్ వ్యాట్ రెండు టెస్టులు, 110 వన్డేలు, 156 టీ20 మ్యాచ్‌లు ఆడింది. కుడిచేతి వాటం బ్యాటర్ అయిన ఆమె రైటార్మ్ ఆఫ్‌బ్రేక్ స్పిన్నర్ కూడా!

# టీమిండియా రికార్డును ఒక్క రోజులోనే బద్దలుకొట్టిన సౌతాఫ్రికా

ప్రస్తుతం జరుగుతున్న టీ20 వరల్డ్‌కప్ 2024లో దాదాపు ప్రతి మ్యాచ్‌లో నెక్ టు నెక్ ఫైట్లు జరుగుతున్నాయి. బౌలర్లు చెలరేగుతుండటంతో స్వల్ప స్కోర్లు సైతం మ్యాచ్‌లు గెలిపిస్తున్నాయి.
ప్రపంచకప్‌కు సహ వేదిక అయిన యూఎస్ఏలో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఇక్కడ కొత్తగా నిర్మించిన న్యూయార్క్ మైదానం క్యూరేటర్లకు సైతం అంతుచిక్కని విధంగా ఉంది.
ఈ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌ల్లో కనీవినీ ఎరుగని రీతిలో అత్యల్ప స్కోర్లు నమోదవుతున్నాయి. పెద్ద జట్లు సైతం కనీసం 100 పరుగులు చేసేందుకు అష్టకష్టాలు పడుతున్నాయి. ఈ వేదికపై ఇప్పటి వరకు జరిగిన ఆరు మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్‌లో కూడా 150 పరుగుల మార్కు దాటలేదు. ఐర్లాండ్‌పై కెనడా సాధించిన 137 పరుగులే ఈ వేదికపై అత్యధిక స్కోర్‌గా ఉంది. ఈ మైదానంలో బ్యాటర్లు ఒక్కో పరుగు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన ఆరు మ్యాచ్‌ల్లో కేవలం రెండే రెండు హాఫ్ సెంచరీలు (రోహిత్ శర్మ, డేవిడ్ మిల్లర్) నమోదయ్యాయి.
న్యూయార్క్‌లో ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌లు..
శ్రీలంక (77) వర్సెస్ సౌతాఫ్రికా (80/4)
ఐర్లాండ్ (96) వర్సెస్ భారత్ (97/2)
కెనడా (137/7) వర్సెస్ ఐర్లాండ్ (125/7)
నెదర్లాండ్స్ (103/9) వర్సెస్ సౌతాఫ్రికా (106/6)
ఇండియా (119) వర్సెస్ పాకిస్తాన్ (113/7)
సౌతాఫ్రికా (113/6) వర్సెస్ బంగ్లాదేశ్ (109/7)
ఒక్క రోజులోనే టీమిండియా రికార్డు బద్దలు..
న్యూయార్క్‌లో నిన్న (జూన్ 10) జరిగిన సౌతాఫ్రికా, బంగ్లాదేశ్ మ్యాచ్‌లో



మరోసారి అత్యల్ప స్కోర్లు నమోదయ్యాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 114 పరుగుల అతి స్వల్ప లక్ష్యాన్ని విజయవంతంగా కాపాడుకుని చరిత్ర సృష్టించింది. ఛేదనలో సౌతాఫ్రికా బౌలర్లు బంగ్లాదేశ్‌ను 109 పరుగులకే కట్టడి చేసి 4 పరుగుల తేడాతో విజయం సాధించారు.
టీ20 వరల్డ్‌కప్ టోర్నీల్లో ఏ జట్టైనా ఢిఫెండ్ చేసుకున్న అత్యల్ప స్కోర్ (114) ఇదే. ఈ మ్యాచ్‌కు ముందు ఈ రికార్డు టీమిండియా పేరిట ఉండేది. ఇదే టోర్నీలో భారత్ 120 పరుగుల లక్ష్యాన్ని (పాక్‌పై) విజయవంతంగా కాపాడుకుంది. బంగ్లాదేశ్‌పై సౌతాఫ్రికా కాపాడుకున్న 114 పరుగుల లక్ష్యం పొట్టి క్రికెట్ మొత్తంలో ఆ జట్టు ఢిఫెండ్ చేసుకున్న అత్యల్ప స్కోర్‌గానూ రికార్డుల్లోకెక్కింది. టీ20ల్లో బంగ్లాదేశ్‌పై సౌతాఫ్రికాకు ఇది వరుసగా తొమ్మిదో విజయం.

# భారత్-పాకిస్థాన్ మ్యాచ్ పై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్న యూట్యూబర్.. కాల్చి చంపిన సెక్యూరిటీ గార్డు

టీ20 ప్రపంచ కప్ 2024లో భాగంగా.. భారత్ %-% పాకిస్థాన్ మ్యాచ్ ఈ నెల 9న న్యూయార్క్‌లో జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది.
ఈ మ్యాచ్ తర్వాత పాక్ అభిమానులు మరోసారి నిరాశకు గురయ్యారు. ఈ మ్యాచ్‌కు సంబంధించిన హృదయ విదారక వార్త బయటకు వచ్చింది. పాకిస్థాన్ లోని కరాచీలో పనిచేస్తున్న ఓ సెక్యూరిటీ గార్డు ఒక యూట్యూబర్‌ను కాల్చాడు.
పాకిస్థాన్‌లోని మీడియా కథనాల ప్రకారం.. సాద్ అహ్మద్ అనే యూట్యూబర్ భారత్ %-% పాకిస్థాన్ మ్యాచ్ కి సంబంధించి ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని పూనుకున్నాడు. కరాచీలోని మొబైల్ మార్కెట్‌కు వెళ్లి పలువురు దుకాణదారుల వీడియో బైట్‌లను తీసుకున్నాడు. ఆ సమయంలో అతను సెక్యూరిటీ గార్డు ముందు వచ్చి అతని అభిప్రాయాన్ని అడిగేందుకు యత్నించాడు. అయితే.. ఎలాంటి వివరణ ఇచ్చేందుకు ఇష్ట పడలేదు. బలవంతం పెట్టగా.. ఒక్కసారిగా యూట్యూబర్ సాద్‌పై కాల్పులు జరిపాడు. నిజానికి మైక్రోఫోన్‌ను అతని ముందు ఉంచడంతో గార్డుకు కోపం వచ్చింది. దీంతో ఆగ్రహించిన సెక్యూరిటీ గార్డు సాద్‌ను తన తుపాకీతో





కాల్చాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ ప్రమాదం తర్వాత కరాచీ మొబైల్ మార్కెట్‌లో గందరగోళం నెలకొంది. యూట్యూబర్ సాద్ కుటుంబం అతడి సంపాదనపైనే ఆధారపడిందని స్నేహితుడు తెలిపాడు. సాద్ వివాహం అయ్యిందని.. అతడికి ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పాడు. తైమూరియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగినట్లు సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్పీ) సెంట్రల్ తెలిపారు. గార్డును అరెస్టు చేశామన్నారు.

# ఆస్ట్రేలియా క్రికెటర్ వార్నర్ వీడియో.. బన్నీ రిప్లై ఇదే!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప-2: ది రూల్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సుకుమార్- బన్నీ కాంబోలో వస్తోన్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.
పుష్ప పార్ట్-1కు సీక్వెల్‌గా ఈ సినిమాను తీసుకొస్తున్నారు. పుష్ప-2లోనూ నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్‌గా కనిపించనుంది. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్, టీజర్, సాంగ్స్ ఆడియన్స్‌ను ఊపేస్తున్నాయి.
పుష్ప సినిమా తర్వాత ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ సైతం బన్నీకి ఫ్యాన్‌గా మారిపోయాడు. పుష్ప మేనరిజాన్ని బన్నీ స్టైల్లో చేస్తూ సోషల్ మీడియాలో సందడి చేస్తుంటారు. పుష్ప-2 కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నానని వార్నర్ గతంలోనే వెల్లడించారు.
అయితే తాజాగా వార్నర్ ఓ కంపెనీ యాడ్‌లో మెరిశారు. ఈ ప్రకటనలో పుష్ప సినిమాలోని ఫైర్ అనే డైలాగ్‌తో మెప్పించారు వార్నర్. ఈ ?ప్రకటన చూసిన బన్నీ ఫన్నీ రిప్లై ఇచ్చారు. నవ్వుతున్న ఎమోజీలు జత చేస్తూ థమ్సప్ సింబల్ ఇచ్చాడు. కాగా.. ఇటీవల విడుదలైన 'పుష్ప: ది రూల్'లోని





'పుష్ప పుష్ప' సాంగ్‌కు స్టెప్పులతో డేవిడ్ వార్నర్ అదరగొట్టాడు. షూ డ్రాప్ స్టెప్ ప్రాక్టీస్ చేస్తూ వార్నర్ కనిపించారు. కాగా.. పుష్ప-2 ఈ ఏడాది ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# సిక్కులకు క్షమాపణలు చెప్పిన పాకిస్థాన్ క్రికెటర్

న్యూఢిల్లీ: భారత పేస్ బౌలర్ హర్షదీప్ సింగ్‌పై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ఆ వ్యాఖ్యలను క్రికెటర్ హర్భజన్ తప్పుపట్టాడు.
దీంతో కమ్రాన్ అక్మల్ దిగివచ్చాడు. సారీ చెబుతూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. ఏఆర్‌వై న్యూస్ ఛానల్‌లో ఇంటర్వ్యూ ఇస్తున్న సమయంలో అక్మల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. టీ20 వరల్డ్‌కప్‌లో ఇండియా, పాకిస్థాన్ మధ్య రసవత్తర మ్యాచ్ జరుగుతున్న సమయంలో.. చివరి ఓవర్‌లో పాక్ 18 రన్స్ చేయాల్సి ఉంది. అయితే ఆ ఓవర్‌ను హర్షదీప్ వేశాడు. దాని గురించి అక్మల్ కామెంట్ చేశాడు. ఏదైనా జరగవచ్చు అని, ఎందుకంటే టైం అర్ధరాత్రి 12 దాటిందని అక్మల్ పేర్కొన్నాడు. సర్దార్‌లపై ఉన్న జోక్‌ను అతను పేల్చాడు. అక్మల్ వ్యాఖ్యలను క్రికెటర్ హర్భజన్ తీవ్రంగా తప్పుపట్టాడు. అనుచితంగా మాట్లాడటానికి ముందు, సిక్కుల చరిత్ర తెలుసుకోవాలని, ఆక్రమణదారులు మీ తల్లులను, సోదరిలను ఎత్తుకెళ్తుంటే సిక్కులే కాపాడినట్లు భజ్జీ తెలిపాడు. అప్పుడు సమయం రాత్రి 12 గంటలు అని, ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని, సిక్కులపై కృతజ్ఞత ఉండాలని హర్భజన్ తెలిపాడు.



ఈ నేపథ్యంలో అక్మల్ క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టాడు. ఇటీవల చేసిన కామెంట్ల పట్ల తీవ్ర పశ్చాతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు చెప్పాడు. హర్భజన్ సింగ్‌తో పాటు సిక్కు వర్గానికి క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించారు. తన వ్యాఖ్యలు వక్రంగా ఉన్నాయని, అమర్యాదపూర్వకంగా ఉన్నట్లు తెలిపాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సిక్కుల పట్ల అమితమైన గౌరవం ఉందని, ఎవర్నీ క్షోభ పెట్టడం తన ఉద్దేశం కాదు అని, దీనికి తాను నిజమైన క్షమాపణలు చెబుతున్నట్లు అక్మల్ తెలిపాడు.

# సూపర్-8లో సఫారీలు.. బంతితో ఆకట్టుకుని బ్యాట్‌తో తడబడిన బంగ్లా

### 113 పరుగుల ఛేదనలో బంగ్లా బోల్తా
### స్వల్ప స్కోర్ల పోరులో దక్షిణాఫ్రికాదే పైచేయి

అదే ఉత్కంఠ! అదే మజా! బౌలర్లకు స్వర్గధామంగా మారి బ్యాటర్లకు చుక్కలు చూపిస్తున్న న్యూయార్క్ పిచ్‌పై భారత్-పాకిస్థాన్ మధ్య ఆదివారం ముగిసిన 'లో స్కోరింగ్ థ్రిల్లింగ్' మాదిరిగానే మరో ఉత్కంఠ పోరు క్రికెట్ అభిమానులను అలరించింది. దక్షిణాఫ్రికా-బంగ్లాదేశ్ మధ్య జరిగిన 'స్వల్ప స్కోర్ల సమరం'లో సఫారీలదే పైచేయి అయ్యింది. నసావు పిచ్‌పై భారీ హిట్టర్లు కలిగిన సౌతాఫ్రికా.. నిర్ణీత 20 ఓవర్లలో 113 పరుగులే చేసినా ఆ జట్టు దానిని విజయవంతంగా కాపాడుకుంది. బంతితో ఆకట్టుకున్న బంగ్లా.. బ్యాట్‌తో తడబడి 109 పరుగుల వద్దే ఆగిపోయి ఓటమిపాలైంది. ఈ విజయంతో సూపర్-8 దశకు అర్హత సాధించిన తొలి జట్టుగా దక్షిణాఫ్రికా నిలిచింది. న్యూయార్క్: కొద్దిగంటల క్రితమే భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన ఉత్కంఠ పోరును మరువకముందే టీ20 వరల్డ్ కప్‌లో మరో 'లోయెస్ట్ స్కోరింగ్ థ్రిల్లర్' అభిమానులను కట్టిపడేసింది. న్యూయార్క్‌లోని నసావు స్టేడియం వేదికగా సౌతాఫ్రికా.. బంగ్లాదేశ్‌పై 4 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా.. తంజీమ్ హసన్ షకిబ్ (3/18), టస్కిన్ అహ్మద్ (2/19) ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 113 పరుగులు మాత్రమే చేయగలిగింది. హెన్రిచ్ క్లాసెన్ (44 బంతుల్లో 46, 2 ఫోర్లు, 3 సిక్సర్లు), డేవిడ్ మిల్లర్ (38 బంతుల్లో 29, 1 ఫోర్, 1 సిక్స్) ఆదుకోకుంటే సఫారీల పరిస్థితి మరీదారుణంగా ఉండేది. ఛేదనలో తడబడ్డ బంగ్లాదేశ్.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 109 పరుగులు చేసి విజయానికి4 పరుగుల దూరంలో ఆగిపోయింది. తౌవిద్ హృదయ్ (34 బంతుల్లో 37, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), మహ్మదుల్లా (27 బంతుల్లో 20, 2 ఫోర్లు) పోరాడారు. క్లాసెన్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.
టాపార్డర్ వైఫల్యం
ప్రొటీస్ ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ఓపెనర్ రీజా హెండ్రిక్స్‌ను తంజీమ్ హసన్ డకౌట్ చేసి బంగ్లాకు తొలి బ్రేక్ ఇచ్చాడు. 6, 4, 6తో జోరుమీదున్న డికాక్ (18)ను సైతం తంజీమ్ మూడో ఓవర్లో క్లీన్ బౌల్డ్ చేశాడు. నాలుగో ఓవర్‌లో టస్కిన్.. మార్క్మ (4)ను బౌల్డ్ చేసి దక్షిణాఫ్రికా కష్టాలను రెట్టింపు చేయగా మరుసటి ఓవర్లో తంజీమ్.. ప్రమాదకర ట్రిస్టన్ స్టబ్స్ (0)ను పెవిలియన్‌కు పంపి ఆ జట్టును పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు. 23 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన సౌతాఫ్రికాను క్లాసెన్-మిల్లర్ ఆదుకున్నారు. ఈ ఇద్దరూ వికెట్ల పతనాన్ని అడ్డుకున్నా వేగంగా పరుగులు రాబట్టలేకపోయారు. బంగ్లా బౌలర్లు కట్టడితో సౌతాఫ్రికా ఎట్టకేలకు 17 ఓవర్లకు వంద పరుగుల మార్కును చేరింది. కానీ 18వ ఓవర్లో టస్కిన్.. క్లాసెన్‌ను బౌల్డ్ చేయడంతో 79 పరుగుల ఐదో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాతి ఓవర్లోనే మిల్లర్ సైతం నిష్క్రమించాడు.
ఒత్తిడికి చిత్తైన బంగ్లా
ఛేదనలో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ సైతం తడబడింది. రెండో ఓవర్లోనే రబాడా.. తంజీద్ హసన్ (9)ను ఔట్ చేశాడు. ఏడో ఓవర్లో బౌలింగ్ మార్పుగా



వచ్చిన కేశవ్ మహారాజ్.. లిటన్ దాస్ (9)ను పెవిలియన్‌కు పంపాడు. 8వ ఓవర్లో బంతిని అందుకున్న అన్రిచ్ నోకియా వరుస ఓవర్లలో షకిబ్ అల్ హసన్ (3), నజ్ముల్ హొసెన్ శాంటో (14)ను ఔట్ చేయడంతో బంగ్లా అభిమానుల్లో ఆందోళన నెలకొంది. కానీ యువ ఆటగాడు హృదయ్‌తో జతకలిసిన సీనియర్ బ్యాటర్ మహ్మదుల్లా ఆ జట్టును గట్టెక్కించే యత్నం చేశాడు. విజయానికి 20 పరుగుల దూరంలో రబాడా.. హృదయ్‌ను ఔట్ చేయడంతో బంగ్లా ఒత్తిడికి గురైంది. ఇదే అదునుగా ప్రొటీస్ బౌలర్లు, ఫీల్డర్లు తమ అనుభవన్నంతా రంగరించి బంగ్లాను కట్టడిచేశారు. 18వ ఓవర్లో రబాడా 2 పరుగులే ఇవ్వగా బర్ట్‌మన్ 19వ ఓవర్లో 7 రన్స్ ఇచ్చాడు. కేశవ్ మహారాజ్ వేసిన చివరి ఓవర్లో బంగ్లా విజయానికి 11 పరుగులు కావాల్సి ఉండగా మూడో బంతికి జేకర్ అలీ (8), బంగ్లా భారీ ఆశలు పెట్టుకున్న మహ్మదుల్లా భారీ షాట్ ఆడబోయి మార్క్మక్రు చిక్కడంతో ఆ జట్టు ఓటమి ఖరారైంది.
సంక్షిప్త స్కోర్లు:
దక్షిణాఫ్రికా: 20 ఓవర్లలో 113/6 (క్లాసెన్ 46, మిల్లర్ 29, తంజీమ్ 3/18, టస్కిన్ 2/19).
బంగ్లాదేశ్: 20 ఓవర్లలో 109/7 (హృదయ్ 37, మహ్మదుల్లా 20, కేశవ్ 3/27, నోకియా 2/17)

# పాక్ భవితవ్యం తేలేది నేడే (జూన్ 11)..!

టీ20 వరల్డ్‌కప్ 2024లో భాగంగా ఇవాళ (జూన్ 11) మూడు మ్యాచ్‌లు జరుగనున్నాయి. మొదటి మ్యాచ్ పాకిస్తాన్, కెనడా (న్యూయార్క్) మధ్య భారతకాలమానం ప్రకారం ఇవాళ రాత్రి 8 గంటలకు ప్రారంభంకానుండగా..
రెండో మ్యాచ్ శ్రీలంక-నేపాల్ (ఫ్లోరిడా) మధ్య రేపు తెల్లవారు జామున 5 గంటలకు (భారతకాలమానం ప్రకారం).. మూడో మ్యాచ్ ఆస్ట్రేలియా-నమీబియా (ఆంటిగ్వా) జట్ల మధ్య రేపు ఉదయం 6 గంటలకు (భారతకాలమానం ప్రకారం) ప్రారంభం కానున్నాయి.
పాక్ భవితవ్యం తేలేది నేడే..!
గ్రూప్-ఏలో మొదటి రెండు మ్యాచ్‌ల్లో ఓడి సూపర్-8 అవకాశాలను సంక్లిష్టం చేసుకున్న పాకిస్తాన్ ఇవాళ



పసికూన కెనడాతో తలపడనుంది. సూపర్-8కు చేరాలంటే పాక్ ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా భారీ తేడాతో గెలవాల్సి ఉంది. ఈ మ్యాచ్‌తో పాటు జూన్ 16న ఐర్లాండ్‌తో జరుగబోయే మ్యాచ్‌లోనూ పాక్ భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. ఇలా జరిగితేనే పాక్ గ్రూప్-ఏ నుంచి సూపర్-8 బెర్త్ రేసులో ఉంటుంది. పాక్ తదుపరి ఆడబోయే రెండు మ్యాచ్‌ల్లో భారీ తేడాతో గెలిచినా సెమీస్‌కు చేరుకుంటుందన్న గ్యారెంటీ లేదు. ఎందుకంటే.. ఇదివరకే రెండు మ్యాచ్‌ల్లో (కెనడా, పాక్) గెలిచిన యూఎస్ఏ తదుపరి ఆడబోయే రెండు మ్యాచ్‌ల్లో (భారత్, ఐర్లాండ్) ఏదో ఒక మ్యాచ్‌లో గెలిచినా ఆ జట్టే సూపర్-8కు చేరుకుంటుంది. ప్రస్తుతం ఆడిన రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన భారత్ (1.455), యూఎస్ఏ (0.626) గ్రూప్-ఏ నుంచి తొలి రెండు స్థానాల్లో ఉండగా.. రెండిట ఒక మ్యాచ్ గెలిచిన కెనడా (-0.274) మూడో స్థానంలో.. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఓడిన పాకిస్తాన్ (-0.150), ఐర్లాండ్ (-1.712) నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నాయి. ఏదైన అద్భుతం? జరిగి యూఎస్ఏ తదుపరి రెండు మ్యాచ్‌ల్లో ఓడి.. పాక్ తదుపరి ఆడే రెండు మ్యాచ్‌ల్లో భారీ తేడాతో గెలిస్తే తప్ప పాక్ సూపర్-8కు చేరలేదు. పాక్ సూపర్-8కు చేరకుండా ప్రపంచకప్ నుంచి నిష్క్రమిస్తే ఆ జట్టుకు మరో పరాభవం కూడా ఎదురవుతుంది. ఇలా జరిగితే పాక్ తదుపరి టీ20 ప్రపంచకప్‌కు (2026) క్వాలిఫయర్స్ ద్వారా అర్హత సాధించాల్సి ఉంటుంది. ఐసీసీ కొత్త నిబంధనల ప్రకారం ఈ సారి ప్రపంచకప్‌లో సూపర్-8కు అర్హత సాధించే దేశాలే నేరుగా తదుపరి వరల్డ్‌కప్‌కు అర్హత సాధిస్తాయి.

# కెరీర్ బెస్టు ర్యాంకుకు భారత టెన్నిస్ స్టార్..

ఢిల్లీ: భారత టెన్నిస్ యువ సంచలనం సుమిత్ నాగల్ కెరీర్ బెస్టు ర్యాంకు సాధించాడు. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) తాజాగా ప్రకటించిన ర్యాంకులలో నాగల్.. 18 స్థానాలు ఎగబాకి 713 ఏటీపీ పాయింట్లతో 77వ ర్యాంకుకు చేరాడు. ఆదివారం జర్మనీ వేదికగా ముగిసిన హీల్‌బ్రోన్ నెకర్‌కప్ చాలెంజర్ ఈవెంట్‌లో టైటిల్ నెగ్గడంతో నాగల్ ర్యాంకు మెరుగుపడింది. దీంతో అతడు రాబోయే పారిస్ ఒలింపిక్స్‌లో సింగిల్స్ విభాగంలో భారత్ తరఫున పాల్గొనేందుకు కోటానూ దక్కించుకున్నట్టే. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**